జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

రంగారెడ్డి | శనివారం 3 అక్టోబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 70 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com



## గాంధీజీకి ఘన నివాళులు

### సర్వమత ప్రార్థనల్లో గవర్నర్, సీఎం..డిజిటల్ మ్యూజియం ప్రారంభం

**లంగర్‌హౌస్ (హైదరాబాద్):**



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకుని శుక్రవారం లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్‌లో ప్రముఖులు నివాళులర్పించారు. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. బాపు సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బాపు ధ్యాన మందిరంలో సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. అక్కడ ఉన్న పాఠశాలల విద్యార్థులతో ముచ్చటించారు. తర్వాత బాపూఘాట్ ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. బాపుఘాట్‌లోని బాపు ధ్యాన మందిరంలో ఓ వైపు హాల్ ఏర్పాటుచేసి అందులో డిజిటల్ మ్యూజియం ఏర్పాటుచేశారు. గతంలో ఓ ప్రైవేట్ సంస్థ ఈ మ్యూజియం ఏర్పాటుకోసం ప్రయత్నించి విఫలమయ్యింది. కాగా గండిపేట్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు బాపుఘాట్ పరిరక్షణ బాధ్యతలు తీసుకుని మ్యూజియాన్ని అభివృద్ధి చేశారు. ఈ మ్యూజియాన్ని కూడా గవర్నర్, సీఎం ప్రారంభించారు. గాంధీజీకి నివాళులర్పించిన వారిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అజహరుద్దీన్, పొన్నం ప్రభాకర్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, నేతలు వి.హన్మంతరావు, షబ్బీర్ అలీ, అద్దంకి దయాకర్, రాంచంద్ర నాయక్, నవీన్ యాదవ్, గద్వాల విజయలక్ష్మి, రోహిణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

---

## గాంధీజీ చూపిన సత్యం అహింస
## శాంతి మార్గాలు ఆచరణీయం

### ప్రజాసేవలో నిజాయితీ బాధ్యత పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 2 ప్రజాజ్యోతి:** జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆచరణీయమైనవని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, సత్యం, అహింస, సత్యాగ్రహం వంటి సిద్ధాంతాల ఆధారంగా స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని పేర్కొన్నారు. ఎటువంటి హింసకు తావులేకుండా నైతిక విలువలు, శాంతియుత పోరాటం ద్వారా లక్ష్యాన్ని సాధించవచ్చని గాంధీజీ ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. గాంధీజీ జీవితమే ఒక సందేశమని కలెక్టర్ అన్నారు. సత్యనిష్ఠ, అహింస, నిరాడంబర జీవనం, క్రమశిక్షణ, దేశభక్తి, సేవా భావం వంటి విలువలను ఆయన తన జీవితంలో ఆచరించి చూపారని తెలిపారు.

---

## నాణ్యతకు పెద్దపీట.. అందుబాటు ధరల్లో ఫ్యాషన్ హంగులు

### సంతోష్‌నగర్‌లో ఆర్ఎస్ బ్రదర్స్ 20వ షోరూం ప్రారంభం

### నాణ్యమైన వస్త్రాలకు ఆర్ఎస్ బ్రదర్స్ చిరునామా ముఖ్యఅతిథి సినీనటి నిధి అగర్వాల్




**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** నాణ్యతకు పెద్దపీట వేస్తూ,విభిన్న రకాల వస్త్ర శ్రేణిని అందుబాటు ధరల్లో వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా ఆర్ఎస్ బ్రదర్స్ సంస్థ ముందుకు సాగుతోందని ఆ సంస్థ ఫౌండర్ చైర్‌పర్సన్ పి. వెంకటేశ్వర్లు తెలిపారు. వస్త్ర ప్రియుల ఆదరణతో సంస్థ తన 20వ మెగా షోరూంను సంతోష్‌నగర్ సర్కిల్ పరిధిలోని సైదాబాద్‌లో ఏర్పాటు చేసింది. ప్రముఖ సినీనటి నిధి అగర్వాల్ శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరై, ఫౌండర్ చైర్‌పర్సన్ పి. వెంకటేశ్వర్లు, ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. రాజమౌళి, ఫౌండర్ హోల్‌టైమ్ డైరెక్టర్ టి. ప్రసాదరావుతో కలిసి నూతన షోరూంను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సినీనటి నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్‌ను తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. నాణ్యతలో రాజీ పడకుండా, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా విభిన్న వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడం ఆర్ఎస్ బ్రదర్స్ ప్రత్యేకత అని కొనియాడారు. సైదాబాద్‌లో నూతనంగా ప్రారంభమైన ఈ మెగా షోరూంలో వస్త్ర ప్రియులకు అవసరమైన అన్ని రకాల ఫ్యాషన్, సంప్రదాయ వస్త్రాలు ఒకే చోట లభించడం సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. వినియోగదారులు పెద్ద సంఖ్యలో షోరూంను సందర్శించి, నాణ్యమైన వస్త్రాలను కొనుగోలు చేయాలని ఆమె సూచించారు.

---

## రైస్ మిల్, గోదాం నిర్మాణంలో
## భారీ అవకతవకలు

### మిషనరీ లేకున్నా ఉందని మంజూరైన డబ్బులు స్వాహా

### రూ. 200 కోట్లతో నిర్మితమయ్యే ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఎక్కడ

### 15 నెలలుగా పనులు ఎందుకు ప్రారంభించలేదు

**యాలాల్ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** రైస్ మిల్, గోదాం నిర్మాణంలో భారీ ఒకచోకలు జరిగాయని, రూ. 200 కోట్లతో నిర్మితమయ్యే ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఎంతో ఆర్భాటంగా 15 నెల క్రితం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో ప్రారంభించి ఇంతవరకు 2 రూపాయల పని కూడా చేయకపోవడం విడ్డూరంగా ఉందని యాలాల పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ వడ్డే రాములు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం యాలాల మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో నిర్మించిన గోదాం కం రైస్ మిల్ ను పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, అరవింద్ రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి సందర్శించి మాట్లాడుతూ... తాను పిఏసిఎస్ వైస్ చైర్మన్ గా ఉన్న సమయంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వారి సహకారంతో, అదే సమయంలో స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి డిసిసిబి చైర్మన్ గా ఉండడం జరిగిందన్నారు. ఆ సమయంలో జిల్లా వ్యాప్తంగా 13 రైస్ మిల్లులు, గోదాములు సాంక్షన్ కావడం జరిగిందన్నారు. ఒకే కాంట్రాక్టర్ కు అన్ని రైస్ మిల్లులను నామినేటడ్ పద్ధతిలో ఇచ్చే అధికారం డిసిసిబి చైర్మన్ కు ఉండదన్నారు. నిబంధనలకు తిరోధకాలు వదిలి ఒకే కాంట్రాక్టర్ కి 13 రైస్ మిల్, గోదాం నిర్మాణ కాంట్రాక్టును ఇవ్వడం జరిగిందన్నారు.



# పేపర్ ప్లేట్లతో క్యాన్సర్ ముప్పు : లివర్, బ్రెస్ట్ క్యాన్సర్ల బారిన పడుతున్న జనం

**వినాయక మండపాల్లో ఇప్పటికే కోట్ల సంఖ్యలో పేపర్ ప్లేట్ల బిప్లాస్టిక్ గ్లాసు వాడకం..**

**బిఫంక్షన్ హాల్స్, పెళ్లిళ్లలోబివిచ్చలవిడిగా వినియోగం**

**బిప్రత్యామ్నాయంగా స్టీల్ వాడితేనే ఆరోగ్య భవిష్యత్తు**

**బిఅన్ని చోట్లా స్టీల్ వాడకంపై దృష్టి పెట్టాలంటున్న నిపుణులు**










**శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** పేపర్ప్లేట్లలో వేడి వేడి ఫుడ్ తింటున్నారా.. అయితే, మీరు క్యాన్సర్‌ను కొని తెచ్చుకున్నట్లే. ప్లాస్టిక్, రంగుల పూతతో ఉన్న పేపర్ ప్లేట్లు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వేడి వేడి అన్నం, కూరలు వీటిలో వడ్డించినప్పుడు ప్లేట్లలోని రసాయనాలు కరిగి నేరుగా మన కడుపులోకి చేరుతున్నాయి.దీర్ఘకాలంలో ఇవి ప్రాణాంతక క్యాన్సర్లకు దారితీస్తున్నాయని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. కాగితం నానిపోకుండా, నూనె కారకుండా తయారీదారులు వాటికి పాలిథిన్ కోటింగ్ లేదా కృత్రిమ రంగులను వాడుతున్నారు.ఈ ప్లేట్లలో ఎక్కువ వేడి ఉన్న ఆహార పదార్థాలు వడ్డించినప్పుడు, ఆ కెమికల్స్ కరిగి ఆహారంలో కలిసిపోతున్నాయి. ఇవి క్రమంగా జీర్ణవ్యవస్థలోకి వెళ్లి లివర్, ప్యాంక్రియాస్ క్యాన్సర్లకు, మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత ద్వారా బ్రెస్ట్ క్యాన్సర్‌కు దారితీస్తున్నాయని రీసెర్చ్‌లు చెబుతున్నాయి.దీనికి తోడు శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా తగ్గిపోతోంది. ఐసీఎంఆర్, నేషనల్ క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రోగ్రామ్ అంచనాల ప్రకారం..2025లో తెలంగాణలో దాదాపు 50 వేల పైనే క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. ఇందులో 29 వేల మందికి పైగా వివిధ రకాల క్యాన్సర్లతో చనిపోయారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**బిఏమిటీ ఈ కెమికల్..?**

కలర్ పేపర్ ప్లేట్లను ఎక్కువగా వినియోగిస్తే అందులో ఉండే బిస్ఫినాల్ అనే కెమికల్ మనిషి శరీరంలోకి చేరుతుంది. ఇది దీర్ఘకాలిక వ్యాధులైన కాలేయ క్యాన్సర్, కిడ్నీల రోగాలతో పాటు నర్వ్ సిస్టమ్‌ను దెబ్బతీస్తుంది. కాగితపు ప్లేట్లను బయో ప్లాస్టిక్, పెట్రోలియం ప్లాస్టిక్ పూతతో తయారు చేయడం వల్ల వేడి ఆహారం తినే సమయాల్లో ఈ కోటింగ్ రసాయనంగా మారి శరీరాల్లోకి చేరి అనారోగ్య సమస్యలకు కారణమవుతోంది.బి రంగు రంగుల కాగితపు ప్లేట్లు, డిస్పోజబుల్ కప్పులు, ప్లాస్టిక్ కోటింగ్ ఉన్న వస్తువుల తయారీలో విస్తృతంగా ఉండే ఒక ప్రమాదకరమైన రసాయనమే బిస్ఫినాల్- ఏ. అలాగే, ఆకర్షణీయమైన రంగుల కోసం రసాయన ఇండస్ట్రియల్ డైస్‌ను వాడతారు. ఇలా రంగులు, ప్లాస్టిక్ కోటింగ్, పాలిథిన్‌లు ఉండే పేపర్ ప్లేట్లలో వేడి వేడి ఫుడ్ వేసుకుని తినడం వల్ల ప్రమాదకరమైన కెమికల్స్ నేరుగా పొట్టలోకి చేరుతున్నాయి.లక్షలకుపైగా మండపాలు.. కోట్ల ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసులు.ప్రస్తుతం వినాయక నవరాత్రుల సందర్భంగా అంతటా అన్నదానాలు నిర్వహించారు.నిర్వహిస్థున్నారు..ఎక్కడ చూసినా రంగురంగుల కలర్ ప్లేట్లలోనే తిన్నారు. అప్పటికప్పుడు వీటిని కొనుగోలు చేసే సౌకర్యం, ఒకేసారి వినియోగించి పడేసే వీలు ఉండటంతో కలర్ పేపర్ ప్లేట్లనే ఉపయోగిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 1.40 లక్షలకు పైగా వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. చిన్న విగ్రహాల వద్ద కూడా అన్నదానాలు చేశారు. దాదాపు పది రోజులుగా ప్రతీ ఏరియాలో రోజూ ఏదో ఓ మండపం వద్ద అన్నదానం చేశారు. ఇందులో చాలా చోట్ల ప్లాస్టిక్ కవర్‌తో కూడిన పేపర్ల ప్లేట్లలో భోజనాలు పెట్టారు.ప్రతి మండపం వద్ద కనీసం ఒక్క రోజు అన్నదానం జరిగినా, సుమారు 200 మంది చొప్పున తిన్నా.. కోట్లలో పేపర్ ప్లేట్ల వినియోగం జరిగింది. కేవలం పది రోజుల్లో కోట్లాది కాగితపు ప్లేట్లు చెత్తాచెదారంగా మారి నగర పర్యావరణాన్ని సైతం కలుషితం చేశాయి.

**బిస్టీల్ బ్యాంకు'లపై ఫోకస్ పెట్టాలి..**

హానికరమైన కెమికల్స్ ప్రమాదం నుంచి బయటపడటానికి పేపర్, ప్లాస్టిక్ ప్లేట్ల స్థానంలో రీయూజ్ చేసే స్టీల్ వస్తువులను ప్రోత్సహించాల్సిన టైం వచ్చిందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రజల్లో దీనిపై పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని, ప్రభుత్వాలు, ఉత్సవ కమిటీలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్లాస్టిక్ కలర్ పేపర్ ప్లేట్ల నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని సూచిస్తున్నారు.వీటి స్థానంలో అరిటాకులు, మోదుగు ఆకుల విస్తరాకులు వాడటం ఉత్తమమని.. లేదా పండగలు, సామూహిక భోజనాల సమయంలో 'స్టీల్ బాంక్'ను అమలు చేయడం సమర్థమైన ప్రత్యామ్నాయంగా మారాలని చెప్తున్నారు. ఇటీవల కొన్ని గ్రామాలు, యువజన సంఘాలు స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేసుకుంటున్నాయి.

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లలోని కొన్ని గ్రామాలు, గ్రామ పంచాయతీ, యువసేనల ఆధ్వర్యంలో 'స్టీల్ ప్లేట్లు, గ్లాసుల బ్యాంకు'లను ఏర్పాటు చేశాయి. ఏ ఇంటిలో శుభకార్యం జరిగినా, లేదా ఏ సామూహిక అన్నదానం జరిగినా ఉచితంగా స్టీల్ ప్లేట్లను అందిస్తున్నారు. వాటిని తీసుకువెళ్లి, భోజనాలు ముగిశాక శుభ్రం చేసి తిరిగి ఇస్తున్నారు.ఈ విధానం ద్వారా కొన్ని గ్రామాలు ప్లాస్టిక్ పేపర్ వ్యర్థాలను పూర్తిగా నిరోధించగలిగాయి. ఈ కేస్ స్టడీలను స్ఫూర్తిగా తీసుకుని హైదరాబాద్ తో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని నగరాలు , మున్సిపల్ కాలనీలు, బస్తీ సంఘాలు స్వచ్ఛందంగా స్టీల్ ప్లేట్ల వాడకాన్ని ఉద్యమంలా చేపట్టాలని నిపుణులు పేర్కొంటున్నారు.ప్లాస్టిక్ కవర్లు, పేపర్ ప్లేట్లతో తినడం వల్ల క్యాన్సర్లు వస్తున్నాయన్న డాక్టర్ల సూచనలతో నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లిలో మే1, 2026 నుంచి ప్లాస్టిక్ ప్లేట్లలో తినడం నిషేధించారు. గ్రామంలో ఎక్కడ ఫంక్షన్ జరిగినా.. పెళ్లిళ్లు, బర్త్ డే పార్టీలు, శారీ ఫంక్షన్లు అన్నింటికీ ఉచితంగా స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులను అందిస్తున్నారు. గ్రామంలోని గవర్నమెంట్ ఎంప్లాయీస్ యూనియన్, శ్రీలక్ష్మీనారాయణ స్వామి ట్రస్ట్ మొత్తం 1,000 ప్లేట్లు, గ్లాసులు స్పాన్సర్ చేశారు. దీనికి ఒక ప్రత్యేక ప్రతినిధిని నియమించి 'స్టీల్ బ్యాంకు' ఏర్పాటు చేశారు.ఊళ్లో ఉత్సవాలు జరిగినా, పెళ్లిళ్లు, బర్త్ డే పార్టీలు, అన్నింటికీ ఈ ప్లేట్లను యూజ్ చేస్తున్నారు. ఫంక్షన్ చేసుకునే వారు ముందుగా ఈ స్టీల్ బ్యాంకుకు చెందిన వ్యక్తికి ఫోన్ చేస్తే స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అరేంజ్ చేస్తున్నారు. ఊళ్లో మార్కెట్‌తో పాటు, కిరాణాషాపులు, టీ హోటల్స్‌లో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ టీ కప్పులను నిషేధించి ఈ గ్రామ పంచాయతీ ఆదర్శంగా నిలుస్తోంది.బి

**బిమనుషులకు, పశువులకూ ముప్పే..**

ప్లాస్టిక్ ప్లేట్లలో వేడి వేడిగా ఉన్న ఆహారం వేసుకుని తింటే రోగాలను కొని తెచ్చుకోవడమే అవుతుంది. కలర్ పేపర్ ప్లేట్లలో అన్నం తింటే మైక్రోప్లాస్టిక్స్ కడుపులోకి వెళ్లి క్యాన్సర్‌కు దారి తీస్తాయి. తిన్న ప్లేట్లను బయటపడేస్తే పశువులు తినడం వల్ల వాటికీ ముప్పు కలుగుతుంది. అందుకే వీలైనంత మేరకు ప్లాస్టిక్, పేపర్ ప్లేట్లకు దూరంగా ఉండాలి.

# సి ఆర్ ఫౌండేషన్ లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా సి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం ప్రతిపాదించిన యూపీఐ లావాదేవీలపై టారిఫ్ లు అంశంపై చర్చా గోష్టి జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డి నరసింహారెడ్డి,ప్రఖ్యాత ఆర్థికవేత ,మాజీ ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్,డీన్ ,సోషల్ సైన్సెస్ స్కూల్ హైదరాబాద్ విశ్వవిద్యాలయం పాల్గొన్నారు.మాస్టర్ కార్డ్,వీసా వంటి సంస్థలు యూపీఐ చెల్లింపుల వల్ల నష్టపోతున్నాయని భారత్ అమెరికా వ్యాపార చర్చల సందర్భంగా అమెరికా లేవనెత్తడం వల్ల భారత ప్రభుత్వం రూ.2 వేల పైబడిన యూపీఐ చెల్లింపులపై 0.4% పన్ను విధించడం ప్రజా వ్యతిరేక చర్యగా ప్రొఫెసర్ నరసింహారెడ్డి వర్ణించారు.భారతదేశంలో చలామణిలో ఉన్న యూపీఐ విధానం వల్ల ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు వచ్చింది. 11 దేశాలు ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి. యూపిఐ వాడకం వల్ల సంవత్సరానికి 314 లక్షల కోట్ల రూపాయలు టర్నోవర్ జరుగుతున్నది. అందువల్ల కరెన్సీ ముద్రణ వ్యయం రూ.57 వేల కోట్ల రూపాయల ఆదాయం ఉన్నట్లు ప్రభుత్వ అంచనాలు చెబుతున్నాయి.మొత్తం లావాదేవీల్లో రూ .2 వేల లోపు లావాదేవీల్లో 95% ఉన్న వాటి విలువ మొత్తం టర్నోవర్ లో 20 శాతానికి లోబడే ఉంది.80%



టర్నోవర్ పై పన్ను విధించే అవకాశం ఉంది. దానిని వాణిజ్య సంస్థలు భరిస్తాయని చెబుతున్న అంతిమంగా అది వినియోధారు లపై పడవచ్చని అభిప్రాయపడ్డారు.సి ఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కె. నారాయణ ఈ చర్చా గోష్టికి అధ్యక్షత వహించారు.అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా, వృద్ధాశ్రమ స్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని సి ఆర్ ఫౌండేషన్ ఈ చర్చా గోష్టి ని ఏర్పాటు చేసింది.

తొలుత వృద్ధాశ్రమంలో భారత జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా హైదరాబాద్ కొండాపూర్ లోని చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ లో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.సి ఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కె. నారాయణ,మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగ మాట్లాడుతూ చంద్ర రాజేశ్వర రావు ఆకాంక్షలకు అనుగుణంగా 1999 అక్టోబర్ 2వ తేదీన సి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రాజకీయాలకు అతీతంగా మహాత్మా గాంధీ జయంతినాడు, వృద్ధాశ్రమం ప్రారంభించు కొని నేటికి 27 సంవత్సరాలు అయిందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా వెంకటరెడ్డి,ఉపాధ్యక్షులు డాక్టర్ కే రజని, సి ఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కంభం పాటి అజయ్ కుమార్,ఫౌండేషన్ ట్రెజరర్ చెన్నకేశవరావు, మహిళా సంక్షేమ కేంద్ర డైరెక్టర్ జోస్యభట్ల కల్పన, మహిళా సంక్షేమ కేంద్ర సభ్యురాలు వి.లలిత, నీలం రాజశేఖర్ రెడ్డి రీసెర్చ్ సెంటర్ సభ్యులు కనపర్తి జ్యోస్న, రాజగోపాల్ రెడ్డి, వృద్ధాశ్రమ సలహా కమిటీ సభ్యులు చెన్నమనేని వెంకటేశ్వరరావు, ఎన్ రాజేంద్ర రావు,ఐదు కళ్ళు అరుణకుమారి,వృద్ధాశ్రమ మేనేజర్ శ్రీనివాస్, ఆశ్రమ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్**

**పెంజర్లలో వాడి వేడిగా సాగిన గ్రామసభ**

**గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పాలకవర్గం**



**కొత్తూరు అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)** అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తానని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. శుక్రవారం గాంధీ జయంతి పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామపంచాయతీలో గాంధీ చిత్రపటానికి సర్పంచ్ ఎర్రోళ్ల జగన్,పాలకవర్గంతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పెంజర్లలో జరిగిన గ్రామసభ వాడి వేడిగా సాగింది.ఈ సందర్భంగా సర్పంచ్ జగన్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సమస్యలను గ్రామ సభలో చర్చించి,ప్రజల భాగ్యస్వామ్యంతో పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హతలు ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలపై అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా ప్రజా ప్రతినిధులు,అధికారులు కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.పెన్షన్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి అవకాశాలు తదితర అంశాల్లో అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.తాగునీరు, రహదారులు,విద్యుత్, పారిశుద్ధ్యం, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను కూడా గ్రామసభ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామంలో కొత్తగా వేస్తున్న గ్యాస్ పైప్ లైన్ పై గ్రామస్తులు అభ్యంతర వ్యక్తం చేశారు.అలాగే



ఎలక్ట్రిసిటీ స్తంభాలు కూడా గ్రామంలో వేయొద్దని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గౌస్, ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి,వార్డు సభ్యులు మంద మాధవి, భారతమ్మ,ఆర్ రాములు,కే మైబూజీ,కే వేదాంత చారి, ఆకనపల్లి మాధవి ఏఎన్ఎం సునంద,అంగన్వాడీ టీచర్స్ కే జ్యోతి,ఇందిరమ్మ,మామిడి రాజేందర్ రెడ్డి,ఆశ వర్కర్ దేశాల లక్ష్మమ్మ,గ్రామ యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# హఫీజ్ పేట్ డివిజన్ లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**హఫీజ్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్**



శేరిలింగంపల్లి,అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి): సేవా సంకల్ప్ అభియాన్ -2026 కార్యక్రమంలో భాగంగా,జాతిపిత మహాత్మా గాంధీ గారి 158వ జయంతి సందర్భంగా,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో, హఫీజ్ పేట్ డివిజన్, హఫీజ్ పేట్ గ్రామం శివాలయంలో,స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది, అనంతరం స్థానిక పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సత్కరించి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు సజ్జ కోటేశ్వర రావు,శ్రీధర్ రావు,బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆళ్ల వరప్రసాద్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్,బీజేపీ నాయకులు సుభాష్ గౌడ్,నాగేష్,హర్షిత్, బాలు,ఇతరులు పాల్గొన్నారు.

# ఘనంగా 157 వ మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**బద్దం కొండల్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):**మహాత్మా గాంధీ 157జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ కాలనీలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బద్దం కొండల్ రెడ్డి అధ్యక్షులు పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో ఘనంగా పూల మాలలు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా స్వీట్లు పంచి కొబ్బరి కాయలు కొట్టారు. ఈ సందర్భంగా పద్యం కొండల్ రెడ్డి మాట్లాడుతూ... మహాత్మా గాంధీ ఇతర నాయకులతో కల్సి ఎన్నో పోరాటాలు చేసి మనకు స్వాతంత్రము తీసుకోని వచ్చారు వారి ఆశయం కోసం మనమందరం కృషి చేయూదామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు ఎం.రమేష్, పి. రాంబాబు,బస్తి వాసులు కే.లింగారెడ్డి, ఎస్ పి రెడ్డి, సిహెచ్,వేణుగోపాల్ రెడ్డి,శ్రీనివాస్ చారి,టీ. నరసింహ,నాగనాథ్. తదితరులు పాల్గొన్నారు.

# మక్తా మహబూబ్‌పేట్ డివిజన్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గుండె గణేష్ ముదిరాజ్**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 02(ప్రజాజ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని,మక్తా మహబూబ్‌పేట్ డివిజన్‌లో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు అకుల లక్ష్మణ్ ముదిరాజ్,మక్తా మహబూబ్‌పేట్ డివిజన్ అధ్యక్షులు జాజెరావు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ స్థానిక నాయకులు సుబ్బరాయుడు, రమణారెడ్డి, రెడ్డమ్మ, శివకృష్ణ, సోను కుమార్ యాదవ్, శ్రీధర్, రాము, చిన్న, భవాని శంకర్, నాగులన్న, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఆయన చూపిన ఆదర్శాలు, స్వచ్ఛత, సేవాభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, వాటిని అనుసరిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి లేఖలు

**పోస్ట్ కార్డు ఉద్యమానికి అనూహ్య స్పందన**

**భారీ సంఖ్యలో తరలివచ్చిన జర్నలిస్టులు**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి యు డబ్ల్యూ జె-హెచ్-143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన పోస్ట్ కార్డు ఉద్యమానికి రంగారెడ్డి జిల్లాలో అనూహ్య స్పందన లభించింది. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా క్యాస్ లెస్ హెల్త్ కార్డులు అమలు చేయాలనే డిమాండ్ తో యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారభించారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని శేరిలింగంపల్లి గుల్మోహర్ పార్క్ పోస్ట్ ఆఫీస్ వద్ద జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించారు.కార్యక్రమంలో యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్ రెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డిలు పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రికి పోస్టు కార్డులు రాశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన జర్నలిస్టులకు స్వరాష్ట్రంలో అన్యాయం జరుగుతుందని,కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు.హెల్త్ కార్డుల విషయంలోనే కాకుండా ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ ల మంజూరిలో కూడ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల క్యాస్ లెస్ హెల్త్ కార్డుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వందలాదిమంది పోస్ట్ కార్డులు రాశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సతీష్ ముదిరాజ్, రాజు సాగర్, జే. కృష్ణ, మహేష్ కుమార్,శివ ముదిరాజ్,పరమేష్, శ్రీకాంత్, కృష్ణ, పులి అశోక్, దేవేందర్,మల్లేష్ కుమార్, కొమురయ్య, కృష్ణ, శ్రీనివాస్, సీతారాం, రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ చూపిన సత్యం అహింస శాంతి మార్గాలు ఆచరణీయం

## ప్రజాసేవలో నిజాయితీ బాధ్యత పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 2 ప్రజాజ్యోతి:** జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆచరణీయమైనవని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, సత్యం, అహింస, సత్యాగ్రహం వంటి సిద్ధాంతాల ఆధారంగా స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని పేర్కొన్నారు. ఎటువంటి హింసకు తావులేకుండా నైతిక విలువలు, శాంతియుత పోరాటం ద్వారా లక్ష్యాన్ని సాధించవచ్చని గాంధీజీ ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు.

**గాంధీజీ జీవితమే ఒక సందేశం...**

గాంధీజీ జీవితమే ఒక సందేశమని కలెక్టర్ అన్నారు. సత్యనిష్ఠ, అహింస, నిరాడంబర జీవనం, క్రమశిక్షణ, దేశభక్తి, సేవా భావం వంటి విలువలను ఆయన తన జీవితంలో ఆచరించి చూపారని తెలిపారు. ఈ విలువలు కేవలం స్వాతంత్ర్య ఉద్యమ కాలానికే పరిమితం కాకుండా, నేటి సమాజంలోనూ ప్రతి ఒక్కరి వ్యక్తిగత మరియు సామాజిక జీవితంలో మార్గదర్శకంగా నిలవాలని అన్నారు.

**గాంధీజీ ఆశయాల స్ఫూర్తిగా...**

ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని, నిబంధనల మేరకు వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని మరింత పెంపొందించవచ్చని పేర్కొన్నారు.
సమాజంలో శాంతి, సామరస్యం, పరస్పర గౌరవం, సోదరభావం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. పరస్పర సహకారం, మానవతా విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవడం ద్వారా బలమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు.

**గాంధీజీ కలలను నిజం చెయ్యాలి!**

గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో ప్రజలు చురుకుగా భాగస్వామ్యం కావాలని అన్నారు. స్వచ్ఛతను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా రోజువారీ జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.

**మహాత్మా గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ...**

మహాత్మా గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ నిజాయితీ, కర్తవ్యనిబద్ధత, సేవా భావం, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గాంధీజీ ఆశయాలను భావితరాలకు అందించేందుకు విద్యార్థులు, యువత ప్రత్యేకంగా ముందుకు రావాలని అన్నారు. దేశ అభివృద్ధి, సమాజ సంక్షేమం కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించినప్పుడే గాంధీజీ కలలు కన్న సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమతుల్య ఎరువులతో నేల ఆరోగ్యాన్ని కాపాడాలి



**హైదరాబాద్, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :** సమతుల్య ఎరువులు, నానో ఎరువులు, సమగ్ర పోషక నిర్వహణతో నేల ఆరోగ్యాన్ని కాపాడాలని ఐఎఫ్ఎఫ్సీఓ చైర్మన్ దిలీప్ సంఘానీ సూచించారు. రైతు స్వావలంబనతోనే దేశ స్వావలంబన సాధ్యమన్నారు. ఐసీఏ గ్లోబల్ బోర్డు అట్-లార్జ్ డైరెక్టర్‌గా ఎన్నికైన ఆయనను సత్కరించారు. వ్యవసాయ శాఖ ఏపీసీ, ప్రభుత్వ కార్యదర్శి కె.సురేంద్ర మోహన్ ఐఏఎస్, డైరెక్టర్ బి.గోపీ ఐఏఎస్, ఐఎఫ్ఎఫ్సీఓ మార్కెటింగ్ డైరెక్టర్ డా.యోగేంద్ర కుమార్ పాల్గొని ప్రసంగించారు. పిజెటిఎయు డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ డా.యాకద్రి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు నానో యూరియా, నానో డిఏపి, నానో జింక్‌పై అవగాహన కల్పించారు. నేల పరీక్షా కేంద్రాల బలోపేతానికి పిజెటిఎయుకు ఐఎఫ్ఎఫ్సీఓ రూ.42 లక్షలు అందించింది. ఐఎఫ్ఎఫ్సీఓ తెలంగాణ ప్రతినిధి కుప్పా శంకర్, గీత సంఘానీ తదితరులు పాల్గొన్నారు. సంకట హరణ భీమా, రైతు నేస్తం, హరి యూనివర్సిటీతో ఎంఓయు, ఉత్పత్తి ఆవిష్కరణ, సాంకేతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# పోరాటాలతో జనగణనలో ఓబీసీ కులగణనను సాధిద్దాం

కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్

ఓబీసీ కులగణన కోసం శంషాబాద్‌లో మహా గర్జన!

అక్టోబర్ 4న భారీ బహిరంగ సభ



**కొత్తూరు అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)** పోరాటాలతో జనగణనలో ఓబీసీ కులగణనను సాధిద్దామని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.ఈ నెల 4న శంషాబాద్‌లో నిర్వహించనున్న ఓబీసీ కులగణన సాధన సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ కోరారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో గొల్లపల్లి రోడ్డులో మధ్యాహ్నం 3 గంటలకు సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.బీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న ఈ సభకు మున్సిపాలిటీలోని నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

# గర్భిణీలకు ఫ్లూ పట్ల అప్రమత్తత అవసరం

## లక్షణాలను ముందుగానే గుర్తించాలి.. స్వయంగా మందులు వాడొద్దు

**నాగారం, అక్టోబర్ 2, 2026 (ప్రజాజ్యోతి):** ఫ్లూ (ఇన్ఫ్లూయెంజా) సాధారణ శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ అయినప్పటికీ గర్భిణీలు మాత్రం అప్రమత్తంగా ఉండాలని సీనియర్ ప్రసూతి, స్త్రీరోగ వైద్య నిపుణురాలు, హై రిస్క్ ప్రెగ్నెన్సీ నిపుణురాలు డా. స్వాతి చక్రవర్తి సూచించారు. గర్భధారణ సమయంలో శరీరంలో జరిగే సహజ మార్పుల కారణంగా ఫ్లూ వల్ల కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు.
జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు, అలసట, చలి వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీలో నొప్పి, నిరంతర జ్వరం, తీవ్రమైన బలహీనత, తల తిరగడం లేదా శరీరంలో నీరు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని చెప్పారు.

**విశ్రాంతి.. ద్రవాలు అవసరం**

స్వల్ప లక్షణాలు ఉన్నప్పుడు తగినంత విశ్రాంతి తీసుకోవడంతో పాటు నీరు, ఇతర ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలని డా. స్వాతి తెలిపారు. అయితే లక్షణాలు తీవ్రంగా మారితే ఇంటి వద్దే ఉండకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.

**స్వయంగా మందులు వాడొద్దు**

గర్భధారణ సమయంలో వైద్యుల సలహా లేకుండా మందులు వాడటం మంచిది కాదని ఆమె హెచ్చరించారు. ఫ్లూ అనుమానం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదిస్తే, అవసరమైన సందర్భాల్లో తగిన వైరస్ నిరోధక చికిత్సను సకాలంలో ప్రారంభించవచ్చని తెలిపారు.

**ఫ్లూ టీకాతో రక్షణ**

గర్భధారణ సమయంలో ఇన్‌యాక్టివేటెడ్ ఫ్లూ టీకాను వైద్యుల సూచన మేరకు తీసుకోవచ్చని డా. స్వాతి చక్రవర్తి తెలిపారు. టీకా తల్లికి రక్షణ కల్పించడంతో పాటు, తల్లి ద్వారా శిశువుకు కూడా కొంత రక్షణ అందించడంలో సహాయపడుతుందని వివరించారు. ఫ్లూ లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా, ప్రమాద సూచనలు ఉంటే వెంటనే వైద్య సహాయం పొందడం ద్వారా తల్లి--శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆమె సూచించారు.
డా. స్వాతి చక్రవర్తి




సీనియర్ ప్రసూతి మరియు స్త్రీరోగ వైద్య నిపుణురాలు
హై రిస్క్ ప్రెగ్నెన్సీ నిపుణురాలు
తల్లి ఆరోగ్యం.. శిశువు భద్రత.. ప్రతి గర్భధారణలో ప్రత్యేక శ్రద్ధ అవసరం

# దూలపల్లిలో ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

స్వచ్ఛ భారత్‌తో పరిశుభ్రతపై అవగాహన




**దూలపల్లి, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి :**-జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను దూలపల్లి డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షురాలు బురుగుబావి దుర్గా నేతృత్వంలో గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. పరిశుభ్రత అనేది ప్రభుత్వ కార్యక్రమానికే పరిమితం కాకుండా ప్రతి పౌరుడి బాధ్యతగా మారాలని నాయకులు పిలుపునిచ్చారు. గాంధీజీ చూపిన అహింస, సత్యం, పరిశుభ్రత మార్గాలను, లాల్‌బహదూర్ శాస్త్రి అందించిన సరళత, దేశభక్తి, కర్తవ్యనిష్ఠను నేటి తరానికి ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.దేశాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, స్వచ్ఛమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో బురుగుబావి అశోక్, చింతల నరసింహ, చింతల సత్యనారాయణ, బురుగుబావి నర్సింగరావు, దుర్గం శేఖర్, దుర్గం కుమార్, గరిసె అశ్విన్, గంగయోల శివుడు, గొర్రెంకల భాస్కర్, గొర్రెంకల శ్రీశైలం, బురుగుబావి మహేష్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆతిథ్య రంగంలో క్రికెట్ జోష్

## వెస్టిన్ చేతికి ఆర్పీఎల్ ట్రోఫీ

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** ప్రముఖ హాస్పిటాలిటీ విద్యా సంస్థల మధ్య క్రీడా స్ఫూర్తిని, ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ & హోటల్ మేనేజ్మెంట్' నిర్వహించిన మూడు రోజుల ఇంటర్ కాలేజియేట్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్పీఎల్ 6.0 (రీజెన్సీ ప్రీమియర్ లీగ్) నాగోల్లోని బీఎస్ఆర్ గ్రౌండ్స్లో ఈరోజు ముగిసింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో వెస్టిన్ హోటల్ మేనేజ్మెంట్ కాలేజ్ ఛాంపియన్గా నిలిచింది. ట్రోఫీని కైవసం చేసుకుంది. అద్భుత ప్రదర్శన కనబరిచిన వెస్టిన్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్కు చెందిన ఉజైర్ ఫయాజ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు కైవసం చేసుకున్నారు.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కింద హిల్టన్ హోటల్స్ నుంచి జ్ఞాపికతో పాటు లంచ్ కూపన్,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కింద ఐబిస్ హోటల్ నుంచి కాంప్లిమెంటరీ బ్రేక్ఫాస్ట్తో కూడిన ఇద్దరు వ్యక్తులకు ఒక రోజు బస ఓచర్ను అందించారు. ఈ సందర్భంగా రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ & హోటల్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ పీ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆర్పీఎల్ 6.0 అనేది కేవలం ఒక క్రీడా టోర్నమెంట్ మాత్రమే కాదని, భవిష్యత్తు హాస్పిటాలిటీ నిపుణులలో ఐక్యత, భాగస్వామ్యం,శ్రేష్ఠతను ప్రతిబింబించే అద్భుత వేదిక అన్నారు.ఈ స్ఫూర్తిని కొనసాగిస్తున్నందుకు రీజెన్సీ గర్వపడుతుందన్నారు. ఐక్యత, ఉత్సాహం,నైపుణ్యాలను ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉంటామన్నారు. కాలేజీలోని కోర్ క్లబ్లు, చివరి సంవత్సరం విద్యార్థులు కనబరిచిన జట్టు స్ఫూర్తే ఈ ఆరో ఎడిషన్కు ఇంతటి ఘన విజయం తెచ్చి పెట్టిందన్నారు. హోటల్ మేనేజ్మెంట్ రంగానికే ఒక చిరస్మరణీయ వేడుకగా తీర్చిదిద్దాయన్నారు. ఇంకా భారీ స్థాయిలో జరగబోయే ఆర్పీఎల్ 7.0 లో మీ అందరికీ స్వాగతం పలకడానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నామన్నారు.రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ & హోటల్ మేనేజ్మెంట్' తెలంగాణలో కలినరీ ఆర్ట్స్, హోటల్ మేనేజ్మెంట్ విభాగాలలో అగ్రగామి కళాశాలల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. 1994లో హైదరాబాద్ నడిబొడ్డున ఈ సంస్థ ఏర్పాటైంది. విద్యార్థులకు అత్యుత్తమ బోధన, ప్రత్యక్ష పరిశ్రమ శిక్షణ, వృత్తిపరమైన నైపుణ్యాలను అందిస్తోంది. దీని




ద్వారా విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, దిగ్గజ క్రూయిజ్ లైన్లలో మెరుగైన కెరీర్ అవకాశాలను అందుకుంటున్నారు.

# గాంధీ మార్గమే ఆదర్శం.. సేవా స్ఫూర్తితో యువజన సంఘం నివాళి



**దూలపల్లి, అక్టోబర్ 2 ప్రజా జ్యోతి :-** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ చేసిన పోరాటం, ఆయన చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు డప్పు అనిల్ కుమార్, సురకొంటి ఋషిరాజ్, డప్పు కిరణ్,డప్పు దేవేందర్, డప్పు సుధాకర్, డప్పు నరేందర్, అజయ్, తుడుము రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల రూపురేఖలు మారుస్తాం

ఎమ్మెల్యే కాలే యాదయ్య

హౌసింగ్‌బోర్డులో రూ.55 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**చేవెళ్ల, అక్టోబరు 2 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు హౌసింగ్‌బోర్డు కాలనీలో రూ.55 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ అత్తెల్లి మనీషా అనంతరెడ్డితో కలిసి ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు తీసుకొస్తున్నామని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు తదితర మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాలు, గ్రామాల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడుతున్నామని తెలిపారు. స్థానిక కౌన్సిలర్ అత్తెల్లి మనీషా అనంతరెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య, చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులతో చేవెళ్ల మున్సిపాలిటీ మరింత ముందుకు సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, కళ్యాణి యాదగిరి, కరికే మీనాక్షి సత్యనారాయణ, కృష్ణ నాయక్, మాధవి యాదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుచిత్ర బలవంత్ రెడ్డి, మంగమ్మ మల్లేష్, ధవల్గారి గోపాల్ రెడ్డి, పెద్దోళ్ల దయాకర్, తాళ్లపల్లి నర్సింలు, పైండ్ల మధుసూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కోఆప్షన్ సభ్యులు బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, చాన్ పాషా, ఫరిన్ ఖదీర్ పాషా, లావణ్య శంకర్, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, ఉప సర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, బిజెపి నేతలు పిసరి శ్రీకాంత్ రెడ్డి, అశోక్, మధుసూదన్ రెడ్డి, జై సింహారెడ్డి, అభిషేక్ రెడ్డి, కాలనీవాసులు మున్సిపల్ అధికారులు రాఘవేందర్, ప్రదీప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న శేఖర్



**చేవెళ్ల, అక్టోబరు 2(ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని తల్లారం గ్రామంలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న శేఖర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న శేఖర్ మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని అన్నారు. గ్రామాల అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమని గాంధీజీ నమ్మారని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా గ్రామ సమగ్రాభివృద్ధితో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, స్వచ్ఛమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బిలి కుమార్, ఖానాపురం మాణిక్యం, బ్యాగరి సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి రోషన్, ఉపసర్పంచ్ నవాజ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, యువత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీఐ చట్టానికి తూట్లు పొడుస్తున్న అధికారులు

40 రోజులు గడుస్తున్నా సమాచారం ఇవ్వని పరిగి నీటిపారుదల శాఖ అధికారులు




**పరిగి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ, 40 రోజులు గడుస్తున్నా సమాచారం ఇవ్వకుండా పరిగి నీటిపారుదల శాఖ ఉప నిర్వాహక ఇంజనీర్ కార్యాలయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల సమాచారాన్ని అందించాల్సిన అధికారులు, చట్టాన్ని పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, దరఖాస్తుదారుడికి అవసరమైన సమాచారాన్ని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# న్యూ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో అంబాకస్ ఛాంపియన్స్ ఐఐటి అవార్డుల ప్రధానోత్సవం .

.చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి.
.ముఖ్య అతిథిగా పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి .



**చౌడాపూర్ మండల్ (ప్రజా జోతి) అక్టోబర్ :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల్ కుల్కచర్ల ఉమ్మడి మండల కేంద్రంలో న్యూ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో అబాకస్ ఛాంపియన్స్ ఐ.ఐ.టి అచీవర్స్ అవార్డుల వేడుక వేదిక పివిఆర్ ఫంక్షన్ హాల్ కుల్కచర్ల పరిగి రోడ్ విద్యార్థులందరికీ మరియు వారి తల్లిదండ్రులకు మా హృదయపూర్వక ఆహ్వానం ఈ విజయోత్సవాన్ని అందరం కలిసి ఆనందంగా ప్రధానోత్సవం ఆనందంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండ విశేష రెడ్డి మరియు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ యొక్క అవార్డు అవార్డును ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి బిజెపి రాష్ట్రనాయకులు కరణం ప్రహ్లాదరావు కుల్కచర్ల మండల ఎస్సై రమేష్ కుమార్ పిఏసిఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శేరి రామ్ రెడ్డి పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ మాజీ సర్పంచ్ పెట్లోళ్ల సౌమ్య వెంకటరామిరెడ్డి అజయ్ రెడ్డి స్థానిక సర్పంచ్ వర్వాళ్ళ అంజయ్య ఏఎంసీ చైర్మన్ తుప్పలి వెంకటేశం మాజీ చైర్మన్ బృంగి హరికృష్ణ పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి కన్వీనర్ అశోక్ కుమార్ మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్ మాజీ విద్యాశాఖ అధికారి అభిబ్ ఎంఈఓ జైపాల్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు రాజు నాగని వెంకట్ రాములు శివని చుక్కయ్య కొమ్ము శ్రీనివాస్ నాగన్న ఎల్లయ్య కామునిపల్లి వెంకటయ్య బైండ్ల రామచందర్ నాగని బుచ్చయ్య కర్రె వినోద్ పి గోపాల్ చౌడాపూర్ మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్ మొగిలిగిద్ద దాసు న్యూ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి



**యాలాల్ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** గాంధీజీ చూపిన బాట నేటి తరానికి కూడా స్పూర్తిదాయకమని మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ,లాల్ బహదుర్ శాస్త్రి జయంతి వేడుకలను పురస్కరించుకొని యాలాల మండల కేంద్రములో ఘనంగా నిర్వహించి నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అహింస, సత్యం, శాంతి మార్గాల్లో గాంధీజీ చూపిన బాట నేటి తరానికి కూడా స్పూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య,ఆకుల బస్వరాజ్, వెంకటయ్య, మాజీ ఏఎమ్సీ డైరెక్టర్ కృష్ణ రాగాపూర్ వెంకటయ్యజక్కపల్లి గణేష్ అక్కంపల్లి లక్ష్మీనారాయణ మంత్రి వెంకటయ్య పందు గౌడ్ దొర్నినరసింహులుతదితరులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**దూలపల్లి, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి:** దూలపల్లిలో సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ గారిసె నరేందర్ రాజు, మాజీ బ్యాంక్ చైర్మన్ బూర్గుబావి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ దేవేందర్, డైరెక్టర్లు నరేందర్, మధు, కృష్ణ, మల్లేష్, శ్రీహరి, శీను, బ్యాంక్ సీఈఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

ఎమ్మెల్యే గాంధీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాలప్రీతం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** చందానగర్ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియం వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ పాటించిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జీవన్గి నాయకులు



**బషీరాబాద్, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ జర్నప్ప, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీవన్గి గ్రామానికి సంబంధించిన పలు రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని ఎవరు అధైర్య పడవద్దని నేనున్నానని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జర్నప్ప బీఆర్ఎస్ నాయకులు దస్తయ్య గౌడ్, అంజిలప్ప, భీమప్ప, వార్డు సభ్యుడు ఈరప్ప చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముడుమాల్ వారసత్వ స్థల అభివృద్ధికి సహకారం



**హైదరాబాద్, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :** నారాయణపేట జిల్లాలోని జాతీయ ప్రాధాన్యమున్న ముడుమాల్ బృహత్‌శిలాయుగ స్థల సమగ్ర అభివృద్ధి, పరిరక్షణకు అవసరమైన సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఐఏఎస్ హామీ ఇచ్చారని దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ ప్రొ.మణికొండ వేదకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ వారసత్వ శాఖ సంచాలకులు ప్రొ.అర్జున్ రావు తోకలసి కలెక్టర్‌ను కలిసి స్థల సరిహద్దుల గుర్తింపు, భూసేకరణ, బీటీ అప్రోచ్ రోడ్డు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు, టూరిజం గైడ్‌లకు శిక్షణ, ఏటా రెండు సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణపై చర్చించినట్లు తెలిపారు. ముడుమాల్‌ను ప్రముఖ వారసత్వ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# మరో రెండు చెట్లను ట్రాన్స్‌లోకేట్ చేసిన ట్రాఫిక్ పోలీసులు

. ఇప్పటివరకు 45 చెట్లను విజయవంతంగా తరలింపు



**బోయిన్ పల్లి,అక్టోబర్ 2(ప్రజా జ్యోతి):** మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్–× డీసీపీ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో బేగంపేట ఆర్‌బీఐ క్వార్టర్స్, శ్యామల్ వద్ద ట్రాఫిక్‌కు అడ్డంకిగా ఉన్న రెండు పెల్టోఫోరం చెట్లను సమీపంలోని గ్రేవ్‌యార్డ్ ప్రాంతానికి విజయవంతంగా ట్రాన్స్‌లోకేట్ చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఈ చర్య చేపట్టారు. దీంతో ఇప్పటివరకు మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు ట్రాన్స్‌లోకేట్ చేసిన చెట్ల సంఖ్య 45కు చేరింది. కార్యక్రమంలో ఏసీపీ జి. శంకర్ రాజు, ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది, డిఆర్ఎఫ్ బృందం పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలే స్ఫూర్తిగా స్వచ్ఛ భారత్‌కు బీజేపీ పిలుపు

కొంపల్లిలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు.. ఈటల రాజేందర్‌కు ఘన స్వాగతం



**కొంపల్లి, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి :**-మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కొంపల్లి డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సతీష్ సాగర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, వారి సేవలను అభినందించారు. సమాజ ఆరోగ్యం, పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయమని నాయకులు పేర్కొన్నారు. తదుపరి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఈటల రాజేందర్ పాల్గొని పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గాంధీజీ చూపిన పరిశుభ్రత, సేవాభావం, సామాజిక బాధ్యతను ప్రతి ఒక్కరూ ఆచరించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జైశ్రీ, మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా నాయకుడు శేఖర్ యాదవ్, జిల్లా నాయకులు శివాజీ రాజు, శంకర్ నాయక్, కొంపల్లి బీజేవైఎం అధ్యక్షుడు మహేందర్ సాగర్, స్థానిక నాయకులు మాధురి, మధు, మహేశ్వర్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, తిరుపతి, దేవిక, లక్ష్మణ్, సందీప్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

సీడీ తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్
గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిడి తాండ పాలకవర్గం



**కొత్తూర్ అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)** గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సీడీ తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు. నందిగామ మండలంలోని సిడి తాండ గ్రామపంచాయతీలో గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి సర్పంచ్ గబ్రు చౌహాన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సత్యం, అహింస,శాంతి,సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని ఆయన పేర్కొన్నారు. దేశ అభివృద్ధితో పాటు ప్రజల్లో ఐక్యత,సామాజిక బాధ్యత, మానవతా విలువలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహాత్మ గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ శ్రేయస్సుకు తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రవీందర్ నాయక్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్ రవి,తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడి ఆశయాలే స్ఫూర్తిగా శాంతి, సత్యం, అహింసను పాటించాలి

గాంధీజీ జయంతి సందర్భంగా 292 డివిజన్‌లో ఘన నివాళులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 ప్రజా జ్యోతి :**-జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా 292 డివిజన్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికిరణ్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆకుల హరికిరణ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన శాంతి, సత్యం, అహింస మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజంలో శాంతి, సోదరభావం, ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కరణ్, కుత్బుల్లాపూర్ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు యాసిన్, డివిజన్ యూత్ అధ్యక్షులు శ్యామ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాగ శిరోమణి, ఎస్ఆర్ నాయక్ నగర్ అధ్యక్షులు బాబీ, కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారాం రెడ్డి, రాజు చారి, నరసింహ గౌడ్, నరసింహారెడ్డి, అంజిరెడ్డి, గోపాల్, హరి, చంద్రసాయి తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు.

# నాణ్యతకు పెద్దపీట.. అందుబాటు ధరల్లో ఫ్యాషన్ హంగులు

**సంతోష్‌నగర్‌లో ఆర్‌ఎస్ బ్రదర్స్ 20వ షోరూం ప్రారంభం**

**నాణ్యమైన వస్త్రాలకు ఆర్‌ఎస్ బ్రదర్స్ చిరునామా ముఖ్యఅతిథి సినీనటి నిధి అగర్వాల్**







**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** నాణ్యతకు పెద్దపీట వేస్తూ,విభిన్న రకాల వస్త్ర శ్రేణిని అందుబాటు ధరల్లో వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా ఆర్‌ఎస్ బ్రదర్స్ సంస్థ ముందుకు సాగుతోందని ఆ సంస్థ ఫౌండర్ చైర్‌పర్సన్ పి. వెంకటేశ్వర్లు తెలిపారు. వస్త్ర ప్రియుల ఆదరణతో సంస్థ తన 20వ మెగా షోరూంను సంతోష్‌నగర్ సర్కిల్ పరిధిలోని సైదాబాద్‌లో ఏర్పాటు చేసింది. ప్రముఖ సినీనటి నిధి అగర్వాల్ శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరై, ఫౌండర్ చైర్‌పర్సన్ పి. వెంకటేశ్వర్లు, ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. రాజమౌళి, ఫౌండర్ హోల్‌టైమ్ డైరెక్టర్ టి. ప్రసాదరావుతో కలిసి నూతన షోరూంను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీనటి నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. ఆర్‌ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్‌ను తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. నాణ్యతలో రాజీ పడకుండా, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా విభిన్న వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడం ఆర్‌ఎస్ బ్రదర్స్ ప్రత్యేకత అని కొనియాడారు. సైదాబాద్‌లో నూతనంగా ప్రారంభమైన ఈ మెగా షోరూంలో వస్త్ర ప్రియులకు అవసరమైన అన్ని రకాల ఫ్యాషన్, సంప్రదాయ వస్త్రాలు ఒకే చోట లభించడం సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. వినియోగదారులు పెద్ద సంఖ్యలో షోరూంను సందర్శించి, నాణ్యమైన వస్త్రాలను కొనుగోలు చేయాలని ఆమె సూచించారు.

**వినియోగదారుల ఆదరణతో 20వ షోరూం**

ఆర్‌ఎస్ బ్రదర్స్ ఫౌండర్ చైర్‌పర్సన్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అనేక దశాబ్దాలుగా వస్త్ర రంగంలో వినియోగదారులకు సేవలందిస్తున్న తమ సంస్థ, ప్రజల ఆదరణ, ఆశీస్సులతో 20వ షోరూంను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరి అభిరుచి, అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరల్లో అందించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నూతన ఫ్యాషన్లను ఎప్పటికప్పుడు అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు.ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. రాజమౌళి మాట్లాడుతూ.. సైదాబాద్‌లో ఏర్పాటు చేసిన సరికొత్త మెగా షోరూం వినియోగదారులకు వినూత్నమైన షాపింగ్ అనుభూతిని అందిస్తుందని తెలిపారు. అన్ని వయసుల వారికి, అన్ని వర్గాల అభిరుచులకు తగిన వస్త్ర శ్రేణిని ఒకే చోట అందుబాటులో ఉంచామన్నారు. ఆధునిక ఫ్యాషన్లతో పాటు సంప్రదాయ వస్త్రాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చామని, ఈ షోరూం షాపింగ్ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.ఫౌండర్ హోల్‌టైమ్ డైరెక్టర్ టి. ప్రసాదరావు మాట్లాడుతూ.. సైదాబాద్ పరిసర ప్రాంతాల వినియోగదారుల అభిరుచులు, అవసరాలను దృష్టిలో ఉంచుకొని అత్యాధునిక సౌకర్యాలతో మెగా షోరూంను విస్తరించినట్లు తెలిపారు. దసరా పండుగ, నవరాత్రి ఉత్సవాలు, వివాహ వేడుకలను పురస్కరించుకొని ప్రత్యేక వస్త్ర కలెక్షన్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు.

**దసరా వేళ ప్రత్యేక వస్త్ర కలెక్షన్లు**

దసరా పండుగను పురస్కరించుకొని మహిళల కోసం అందమైన కంచి పట్టు చీరలు, ఫ్యాన్సీ చీరలు, దేశవ్యాప్తంగా మాస్టర్ వీవర్స్ రూపొందించిన కళాత్మక వస్త్రాలు, పెళ్లి కుమార్తెల కోసం సంప్రదాయ వస్త్రాల విభిన్న కలెక్షన్లను అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. పురుషుల కోసం డిజైనర్ కుర్తాలు, సంప్రదాయ ఎత్నిక్ దుస్తులు, ఫార్మల్ సూట్లు, ఆధునిక కాజువల్ వేర్‌తో పాటు చిన్నారుల కోసం ఆకర్షణీయమైన రంగుల్లో ట్రెండీ ఫెస్టివల్ దుస్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు.దసరా నవరాత్రుల సందర్భంగా అమ్మవారి పూజలకు, కుటుంబ వేడుకలకు, ఆశ్వీయుజ మాసంలో జరిగే వివాహ శుభకార్యాలకు తగిన వస్త్రాలను విస్తృత శ్రేణిలో అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా అందిస్తున్న ప్రత్యేక ఆఫర్లను వినియోగించుకొని, తమ నూతన షోరూంను సందర్శించి షాపింగ్ అనుభూతిని పొందాలని ఆర్‌ఎస్ బ్రదర్స్ నిర్వాహకులు వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

# గ్రామసభ దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేయాలి

**డిఎల్పిఓ వరలక్ష్మి,ఎంపీడీవో సిహెచ్ అరుంధతి**

**గాంధీజీ ఆశయాలు నేటికీ మార్గదర్శకం**

**గూడూర్ అభివృద్ధే నా లక్ష్యం**

**సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా**





**కొత్తూరు అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)** ప్రతి సమస్యను గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలని డిఎల్పిఓ వరలక్ష్మి,ఎంపీడీవో సిహెచ్ అరుంధతి సూచించారు.శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎల్పిఓ వరలక్ష్మి,ఎంపీడీవో సిహెచ్ అరుంధతి, ఎంపీఓ స్వాతి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను గ్రామసభలో చర్చించి, ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని తెలిపారు.

గాంధీజీ ఆశయాలు నేటికీ మార్గదర్శకం

గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా

గాంధీజీ ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా పాలకవర్గంతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..సత్యం, అహింస, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి గాంధీజీ ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ దీపిక,గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్, ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం, వార్డు సభ్యులు గట్టు లక్ష్మి చంద్రయ్య,వడ్ల శివ చారి,అరవింద్ గౌడ్,శ్రీదేవి దయానంద్,జ్ఞానేశ్వర్,మోడీ వినోద దర్శన్,మైలారం దేవేందర్,మీసాల స్వప్న సదానందం,సృజనమ్మ,మాజీ సర్పంచ్ రాయప్ప రెడ్డి,మనీలా సంజీవ,కాంగ్రెస్ పార్టీ మండల్ వైస్ ప్రెసిడెంట్ మల్కాపురం మల్లేష్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ మండల్ ఎస్సి సెల్ వైస్ ప్రెసిడెంట్ కాసారం దయాకర్, యువజన నాయకులు మధుసూదన్ రెడ్డి,సయ్యద్ సలీం,మైలారం విశాల్,మైలారం సంపత్,మైలారం అనిల్ కుమార్,వడ్డే హనుమంతు, విఎల్ఓ గట్టు అనురాధ,వడ్ల సరిత,అంగన్వాడి టీచర్స్ రజిని,సుజాత,ఆశ వర్కర్స్ కవిత,మనిలా,ఏఎన్ఎం,గ్రామ యువజన సంఘాలు,తదితరులు పాల్గొన్నారు.

# సహారాలో గాంధీ జయంతి వేడుకల్లో యువ నాయకుడు పోచబోయిన సురేష్ యాదవ్

**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి)** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి, సహనం అనే మార్గాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పోచబోయిన, సురేష్ కుమార్ యాదవ్ అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టినప్పుడే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని పేర్కొన్నారు.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం సహారాలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో పోచబోయిన సురేష్ కుమార్ యాదవ్ పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని, అహింస అనే ఆయుధంతో బ్రిటిష్ పాలకులను ఎదిరించి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.గాంధీజీ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడే కాకుండా, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, మతసామరస్యం, అంటరానితన నిర్మూలన కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని సురేష్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సత్యం, అహింసలను జీవితానికి పునాదులుగా చేసుకుని, ఎన్ని కష్టాలు ఎదురైనా తన నమ్మిన సిద్ధాంతాల నుంచి వెనక్కి తగ్గని గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు.ప్రస్తుత సమాజంలో యువత గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తిని అలవర్చుకోవాలని సూచించారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలందరినీ గౌరవిస్తూ సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తూ పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి యువత సామాజిక బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుడ్డా,సత్యనారాయణ, సహారా



వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ వడ్డేపల్లి శ్రీనివాస్, నాయకురాలు ప్రమీలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# నూతన గాంధీ విగ్రహం ప్రారంభించిన ఎమ్మెల్యే



**హైదరాబాద్, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :** గాంధీ జయంతి సందర్భంగా శ్రీనగర్ కాలనీ డివిజన్‌లోని అంబేద్కర్ నగర్‌లో మహాత్మా గాంధీ నూతన విగ్రహాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ప్రారంభించారు. అంబేద్కర్ నగర్‌లో 1973 నుంచి ఉన్న గాంధీ విగ్రహం పాతబడటంతో దాని స్థానంలో గొంటి సాయినాథ్ తన సొంత నిధులతో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ విగ్రహాన్ని పునఃప్రారంభించి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ పాటించిన అహింస, సత్యాగ్రహం, శాంతి సిద్ధాంతాలను నాయకులు స్మరించుకున్నారు. సమాజంలో గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ డిపార్ట్‌మెంట్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ గోంటి విక్రమ్ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ అబ్దుల్ మజీద్, బస్తీ ప్రెసిడెంట్ జైరామ్, జిహెచ్ఎంసి ఇన్‌చార్జ్ కొమ్ము బాబు, శ్రీకిరణ్ యాదవ్, మనోజ్ యాదవ్ పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

**సత్యం, అహింస, శాంతి మార్గాలను ఆచరించాలి**

**కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారి, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్‌తో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ప్రజలకు నిబద్ధతతో సేవలందిస్తూ గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ, మెప్మా రవికుమార్, గ్రౌండ్ వాటర్ రవి, సెక్షన్ సూపరింటెండెంట్ భరత్, రమేష్, సీసీలు నరేందర్, రామకృష్ణతో పాటు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐరన్, కాల్షియం టాబ్లెట్లు ఇవ్వలేని ప్రభుత్వం

**పీహెచ్‌సీల్లో మందుల కొరతపై మెతుకు ఆనంద్ ఆగ్రహం**



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని వికారాబాద్ మున్సిపాలిటీలోని గాంధీ పార్క్‌లో గాంధీజీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రామయ్యగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలకు విరుద్ధంగా రేవంత్ రెడ్డి పాలన సాగుతోందని విమర్శించారు. గర్భిణులకు అత్యవసరమైన ఐరన్, కాల్షియం మాత్రలు కూడా అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలోని పీహెచ్‌సీల్లో మందుల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వికారాబాద్ ఎమ్మెల్యే, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తన నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరతను పట్టించుకోకుండా విదేశాల్లో పర్యటిస్తున్నారని మెతుకు ఆనంద్ విమర్శించారు. రామయ్యగూడ పీహెచ్‌సీతో పాటు నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన మందులను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వీడి పీహెచ్‌సీల్లో మందుల కొరతను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు.

# మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు

**తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**



**మొయినాబాద్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి రమేష్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ అహింసా మార్గంలో చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షులు న్యాలాటి మహిపాల్, అవినాష్, మొట్టము నర్సింహులు, పెండ్యాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన మార్గంలో నడవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు,

# ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి

**సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్**

**గాంధీజీ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామసభ**





**యాచారం, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని తాడిపర్తిలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి ఊరికి ఊట కుంట ఉంటుందని, ప్రతి పంటకు పంట కుంట ఉండాలని సర్పంచ్ తెలిపారు. విబిజి రామ్ జి చట్టం కింద 125 రోజుల పని కల్పించనున్నారని పేర్కొన్నారు. గ్రామ పంచాయితీలో గ్రామానికి సంబంధించిన గ్రామస్తుల భాగస్వామ్యంతో వేసిన చిత్రం ద్వారా ఏఏ అభివృద్ధి పనులు జరిగాయో గ్రామ ప్రజలకు వివరించారు. 2029 నాటికి బాల్య వివాహాల రహిత భారత్‌గా ఉండడం ఇతర అంశాలను గ్రామసభలో చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శివకుమార్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్, గోదాం నిర్మాణంలో భారీ అవకతవకలు

**మిషనరీ లేకున్నా ఉందని మంజూరైన డబ్బులు స్వాహా**

**రూ. 200 కోట్లతో నిర్మితమయ్యే ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఎక్కడ**

**15 నెలలుగా పనులు ఎందుకు ప్రారంభించలేదు**





**యాలాల్ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** రైస్ మిల్, గోదాం నిర్మాణంలో భారీ ఒకచోకలు జరిగాయని, రూ. 200 కోట్లతో నిర్మితమయ్యే ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఎంతో ఆర్భాటంగా 15 నెల క్రితం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో ప్రారంభించి ఇంతవరకు 2 రూపాయల పని కూడా చేయకపోవడం విడ్డూరంగా ఉందని యాలాల పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ వడ్డే రాములు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం యాలాల మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో నిర్మించిన గోదాం కం రైస్ మిల్ ను పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, అరవింద్ రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి సందర్శించి మాట్లాడుతూ... తాను పిఎసిఎస్ వైస్ చైర్మన్ గా ఉన్న సమయంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వారి సహకారంతో, అదే సమయంలో స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి డిసిసిబి చైర్మన్ గా ఉండడం జరిగిందన్నారు. ఆ సమయంలో జిల్లా వ్యాప్తంగా 13 రైస్ మిల్లులు, గోదాములు సాంక్షన్ కావడం జరిగిందన్నారు. ఒకే కాంట్రాక్టర్ కు అన్ని రైస్ మిల్లులను నామినేటడ్ పద్ధతిలో ఇచ్చే అధికారం డిసిసిబి చైర్మన్ కు ఉండదన్నారు. నిబంధనలకు తిరోధకాలు వదిలి ఒకే కాంట్రాక్టర్ కి 13 రైస్ మిల్, గోదాం నిర్మాణ కాంట్రాక్టును ఇవ్వడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్ ఒకటిగా కంప్లీట్ చేసుకుంటూ వచ్చి చివరగా దౌలాపూర్ లో ఉన్న రైస్ మిల్ గోదాం నిర్మాణ పనులలో చేసే సమయంలో అప్పటి పిఎసిఎస్ చైర్మన్ కాంగ్రెస్ లోకి వెళ్లడం, అదే సమయంలో ఎమ్మెల్యేగా మనోహర్ రెడ్డి విజయం సాధించడంతో ఇక్కడ నిర్మితమయ్యే రైస్ మిల్ గోదాంకు బ్రేక్ పడడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి దృష్టికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల ప్రస్తావను తీసుకువచ్చిన సమయంలో ఎమ్మెల్యే పదవీకాలం ముగుస్తుండడంతో ఆ కార్యక్రమం ముందుకు సాగలేదన్నారు. ఎమ్మెల్యేగా మనోహర్ రెడ్డి గెలిచిన తర్వాత ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లి 70 ఎకరాల స్థలంలో అందరికీ ఉపయోగపడే ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తీసుకువస్తే బాగుంటుందని ప్రస్తావనను వారి ముందు ఉంచడం జరిగిందన్నారు. దానికి సానుకూలంగా స్పందిస్తూ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను దౌలాపూర్ కు మంజూరు చేయించడం జరిగిందన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేసి ఇప్పటివరకు 15 నెలలు గడిచిన ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. మొరము, మట్టి తరలించుకోవడం, అమ్ముకోవడానికి పక్కా ప్రణాళికతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ప్రస్తావను తెరమీదకి తెచ్చారన్నారు. అవినీతి చేసుకుంటే చేసుకోండి కానీ అభివృద్ధి మాటేమిటి అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నామన్నారు. ఇసుక అమ్ముకుంటూ వాగులలో అక్రమంగా ఇసుకను తబడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటి రైతులు తీవ్ర సంక్షోభానికి గురవుతున్నారన్నారు. సేవలు చేశాం సేవలు చేశాం అంటూ పెద్ద మనుషులు చెబుతూ ఉన్నారన్నారు. ఎంత సేవలు చేశారో మాకు తెలుసు అన్నారు. మేము దూరము మనుషులము కామన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం ఎంత వరకు వచ్చింది అన్న కోణంలో ఓ పది సార్లు నిర్మాణం జరుగుతున్న ప్రదేశానికి వెళ్తే అక్కడి అధికారులు నన్ను వచ్చి రిక్వెస్ట్ చేయడం జరిగిందన్నారు. మీరు వెళ్ళకండి దీనిపైన మాట్లాడకండి మా ఉద్యోగాలకు ఎసరు వస్తుంది అంటూ రిక్వెస్ట్ చేసుకునే సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. ఏదైనా విషయం అడగడానికి వెళ్తే ఈ పెద్ద మనిషి పిండు ఆ పెద్దమనిషి చెప్పిందు అంటూ దాటే వేస్తూ మాకు సరియైన సమాధానం ఏ అధికారి చెప్పడం లేదన్నారు. ఏ పెద్దమనుషులో దేవునికి ఎరుకన్నారు. ఆర్థికంగా నియోజకవర్గంలో ఎదగాలన్న ఆలోచన ఇక్కడి నాయకుల్లో కరువైందన్నారు. గ్రామపంచాయతీకి ట్యాక్స్ ద్వారా మైనింగ్ సంబంధించి ఒక్క రూపాయి కూడా చేరలేదన్నారు. టాక్స్ ల ద్వారా వచ్చిన ధనాన్ని గ్రామ అభివృద్ధి కోసమే కదా ఖర్చు చేస్తామన్నారు. ప్రతి ఊరికి అందాల మేలు కట్టించామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. రోడ్లు వేసామని చెప్పుకునే ప్రజా ప్రతినిధులు ఎక్కడ పూర్తిస్థాయి రోడ్లు ఉన్నాయో చూపించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హయాంలో ప్రతి గ్రామానికి రూ. 5 లక్షల ఎన్ ఆర్ జి ఎస్ ఫండ్ రావడం జరిగిందన్నారు. జనవరిలో పనులు ప్రారంభించే సమయంలో డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో మనోహర్ రెడ్డి గెలిచారన్నారు. ఆ పండుని కాంగ్రెస్ ప్రభుత్వమే తెప్పిచ్చి ఇచ్చిందంటూ హంగులు ఆర్భాటాలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు గొప్పలకు పోయారన్నారు. టిఆర్ఎస్ కార్యకర్తలు నుండి ఆ ప్రొసీడింగ్స్ లాక్కొని కాంగ్రెస్ కార్యకర్తలకు ఇవ్వడం జరిగిందన్నారు. తెచ్చింది బీఆర్ఎస్ అయితే లాభ పద్దది కాంగ్రెస్ అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి గ్రామానికి రూ. 50 లక్షల నిధులను మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సాంక్షన్ చేపిస్తే ఆ నిధులను ఇప్పుడు కొడంగల్ అభివృద్ధికి తరలిస్తున్నారన్నారు. కొడంగల్ లో డబల్ రోడ్డు వేసుకుంటూ ఉంటే ఇక్కడ సింగిల్ రోడ్ లకు కూడా దిక్కు లేదన్నారు. గుంతలు పడ్డ రోడ్లు తాండూర్ నియోజకవర్గంలో నాయకులకు కనిపించడం లేదా అన్నారు. ఎవరో ఏదో మాట్లాడాలని చంకలు గుద్దుకుంటూ ప్రెస్ మీట్ లు పెట్టడం అభివృద్ధి కాదన్నారు. మీరు ఏమి అభివృద్ధి చేశారు మేము ఎంత అభివృద్ధి చేశామో పక్క ఆధారాలతో మీకు చూపించడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. ఒక ప్రదేశానికి బిఆర్ఎస్ హయాంలో సాంక్షన్ అయిన నిధులను మరో ప్రదేశానికి బదిలీ చేయించి ఆ నిధులను తమ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందంటూ గొప్పలు చెప్పుకోవడం విచిత్రంగా ఉందన్నారు. పక్క నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే ఎన్ని నిధులను తాండూర్ నియోజకవర్గానికి తెచ్చారన్నారు. మీ తెచ్చి నిధులతో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశారు చెప్పండి వాటిని మేము స్వాగతిస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులందడి శాలువాలతో సత్కరించి, డబ్బులతో జులూస్ తీసి అభినందిస్తామన్నారు. కొంతమంది పార్టీ కార్యకర్తలను ఎగేసి వారి మీద మాట్లాడండి వీరి మీద మాట్లాడండి అంటూ పంపించడం ఏ మాత్రం సరికాదన్నారు. మీ పద్ధతి మార్చుకొని సిస్టం మార్చుకొని ఇకనైనా అభివృద్ధి పైన దృష్టి సారించాలన్నారు. మీరు చేసే ప్రతి అవినీతి కార్యక్రమాన్ని ఖండించడానికి బీఆర్ఎస్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. చేసే అవినీతిపై అభివృద్ధిపై స్పష్టంగా మేము స్పందిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే న్యాయబద్ధంగా పక్షపాత దృష్టి లేకుండా ఆలోచించి అభివృద్ధి ఎక్కడ జరగడం లేదో ఎక్కడ జరిగాలో దానిపైన దృష్టి సారించాలన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి!

**వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**



**యాలాల్ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తూ, వారి కుటుంబాలకు కనీస ఆదాయ భద్రతను అందిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (వీ+చీ=జు+రూ) సమర్థవంతంగా అమలు చేసి, బలోపేతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో యాలాల్ మండల కేంద్రంలో గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్పమాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు ఏడాది పొడవునా స్థిరమైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం గ్రామీణ కార్మికులకు ఎంతో కీలకమైన ఆధారంగా ఉంది. అయితే పనుల కొరత, వేతనాల చెల్లింపుల్లో జాప్యం, బడ్జెట్ పరిమితులు, పనిదినాల కొరత వంటి సమస్యలతో కూలీలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.

**వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన డిమాండ్లు:**

1. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, పటిష్టంగా అమలు చేయాలి.
2. ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి కనీసం 200 రోజుల ఉపాధి కల్పించాలి.
3. ఉపాధి హామీ కూలీలకు గౌరవప్రదమైన వేతనం చెల్లించాలి.
4. పని చేసిన వెంటనే నిర్ణీత సమయంలో కూలీలకు వేతనాలు చెల్లించాలి.
5. పనులు కోరిన ప్రతి కూలీకి చట్టప్రకారం పని కల్పించాలి.
6. ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో నిధులు గణనీయంగా పెంచాలి.
7. గ్రామీణ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న కూలీల బకాయిలను వెంటనే చెల్లించాలి.
8. మహిళా కూలీలకు సమాన వేతనం, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి.

గ్రామీణ పేదల జీవనోపాధిని కాపాడే ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను విరమించుకుని, చట్టం ద్వారా కల్పించిన హక్కులను కూలీలకు పూర్తిస్థాయిలో అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తోంది.

ఉపాధి హామీని బలోపేతం చేయాలి --- గ్రామీణ కార్మికుల హక్కులను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లో నాయకులు జుంటుపల్లి రాములు గౌడ్,బాగాని.రాజు, బాబు,అశోక్,బ్రహ్మశీ,నవీన్ ఉన్నారు

# ఓబీసీ సభకు భారీగా తరలాలి

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జంగారెడ్డి**



**చేవెళ్ల అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):** ఈ నెల 4న శంషాబాద్‌లో నిర్వహించనున్న ఓబీసీ బహిరంగ సభను విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఓబీసీ సెల్ చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి జంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ.. జాతీయ జనగణనలో ఓబీసీ కులగణనను చేర్చాలనే డిమాండ్‌తో శంషాబాద్‌లో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓబీసీ వర్గాల జనాభా, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన గణాంకాలు ఉంటేనే వారి అవసరాలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. సభకు చేవెళ్ల నియోజకవర్గం నుంచి భారీగా ప్రజలను తరలించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాల నుంచి ప్రజలను సమన్వయం చేసుకుని సభకు తీసుకెళ్లేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. బీసీ వర్గాల హక్కులు, సమస్యలపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ఓబీసీ ఇన్‌చార్జిలు అంజిరెడ్డి, శ్రీశైలం, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, కృష్ణానాయక్, సొసైటీ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ అధ్యక్షుడు చంద్రమౌళి, నవాబ్‌పేట మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు పెంటారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్‌చైర్మన్ రాములు, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు నడిమొల్ల శంకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షురాలికి ఎమ్మెల్యేల అభినందనలు



**చేవెళ్ల, అక్టోబరు 2 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా ఎన్నికైన చిగిరింత పారిజాత నరసింహారెడ్డి శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పారిజాత నరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.

# మతం పేరుతో చిచ్చు పెట్టే రాజకీయాలపై ప్రజలు అప్రమతంగా ఉండాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య**



**షాబాద్ అక్టోబర్ 2 ( ప్రజాజ్యోతి )** భారతదేశ సార్వభౌమత్వాన్ని మత సామరస్యాన్ని కాపాడుకుందాం మతతత్వ శక్తులను ఎదుర్కొందాం అని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు నేడు గాంధీ జయంతి పురస్కరించుకొని షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతం పేరుతో కులం పేరుతో ప్రాంతీయ తత్వాన్ని మతతత్వాన్ని రెచ్చగొడుతూ మనుషులను విడదీసే కుట్ర చేస్తున్నారని ఆయన విమర్శించారు ఇలాంటి నీచమైన మతతత్వ శక్తుల పట్ల దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండి దేశ మతసామరస్యాన్ని బలపరచుకోవాలని కాపాడుకోవాలని ఆయన సూచించారు ఈ మతతత్వ శక్తులు మతతత్వం పేరుతో ప్రజలను దేశాన్ని విడగొట్టే కుట్రలు చేస్తున్నారని బిజెపి ఆర్ఎస్ఎస్ బండారాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం షాబాద్ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం టీ రఘురాం జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు మంజుల రైతు సంఘం నాయకుడు సుధాకర్ ముత్తయ్య షబ్బీర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టాలి

**సర్పంచ్ గూడెపు బుచ్చయ్య, ఏఈ మనీషా**



**చేవెళ్ల అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):** నీటిని వృథా చేయకుండా ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించాలని న్యాలట సర్పంచ్ గూడెపు బుచ్చయ్య, మిషన్ భగీరథ ఏఈ మనీషా సూచించారు. మండల పరిధిలోని న్యాలట గ్రామంలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో శుక్రవారం హర్ ఘర్ జల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వాటర్ ట్యాంక్ వద్ద పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో మిషన్ భగీరథ నీటిని పొదుపుగా వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. నీటి విలువను గుర్తించి వృథాను అరికట్టాలని, భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్రవల్లి అశోక్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, మిషన్ భగీరథ అధికారులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయం జరిగిన కార్మికునికి అండగా నిలుస్తున్న

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని " గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియా జెసిజి" కంపెనీ లో కృష్ణ అనే కార్మికుడు కంపెనీలో గత కొన్ని సంవత్సరల నుంచి కంపెనీలో పని చేసేవాడు... కంపెనీ యజమాన్యం కృష్ణ అనే కార్మికునికి కు గత సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 24000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో డ్యూటీ మానేయడం జరిగింది... రెండు నెలల వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ మేనేజ్ మెంట్ ను ఎన్నిసార్లు అడిగిన కృష్ణ అనే కార్మికులు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ మేనేజ్ మెంట్ తో పలుమార్లు చర్చించి కార్మికుడు కృష్ణ కు రావాల్సిన సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 24000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది...కార్మికుడు కృష్ణ మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడం లో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ సేవలు చిరస్మరణీయం

**దేశానికి గాంధీజీ చేసిన సేవలు మరువలేనివి**
**యెన్కెపల్లి 11వ వార్డు కౌన్సిలర్ మధ్యపాగ మహేష్**

**మొయినాబాద్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లిలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. అహింస, సత్యాగ్రహం వంటి మార్గాల ద్వారా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 11వ వార్డు కౌన్సిలర్ మధ్యపాగ మహేష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. యువత గాంధీజీ జీవిత చరిత్రను తెలుసుకుని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రజలు దేశభక్తి, సామాజిక సేవ, శాంతి, సోదరభావం వంటి విలువలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుమ్మరి రాము, మాజీ ఎంపీటీసీ దప్పు ఆనంద్, అల్లం వెంకటేష్ గౌడ్, జెల్లెల రాజు



యాదవ్, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సంకేపల్లిగూడ లో ఘనంగా మహాత్మా గాంధీ 157 జయంతి వేడుకలు

**పూలమాలలు వేసి నివాళులర్పించిన సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య**

**షాబాద్ అక్టోబర్ 2 ( ప్రజాజ్యోతి )** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సంకేపల్లిగూడ గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య ఆధ్వర్యంలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జాతిపిత మహాత్మా గాంధీ స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ చూపిన అహింసా మార్గం కోట్లాది మందిని ఏకతాటిపైకి



తీసుకువచ్చింది.గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛత, సామాజిక సమానత్వం, పేదల సంక్షేమం దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా కృషి చేయాలి.గ్రామాల అభివృద్ధే దేశ ప్రగతికి మూలమని నమ్మిన మహనీయుడు గాంధీజీ ఆయన ఆశయాలకు అనుగుణంగా గ్రామ సమగ్రాభివృద్ధికి, స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, వార్డు సభ్యులు సంతోష, జయమ్మ, శ్రీనివాస్ రెడ్డి, సత్తయ్య, కార్యదర్శి ఫయాజ్, మహిళా సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు యువత పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న ఆలయానికి నీటి బోరు

**రూ.2.50 లక్షల సొంత నిధులతో ఏర్పాటు చేసిన మన్నె వెంకటేశ్ ముదిరాజ్**

**చేవెళ్ల, అక్టోబరు 02(ప్రజా జ్యోతి):** మోకిలా మల్లన్న స్వామి ఆలయంలో నీటి కష్టాలు తీరనున్నాయి. భక్తులు, గ్రామస్థుల నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని శంకర్‌పల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మన్నె వెంకటేశ్ ముదిరాజ్ రూ.2.50 లక్షల సొంత నిధులతో ఆలయ ప్రాంగణంలో నూతన బోరు ఏర్పాటు చేయించారు. ఆలయానికి వచ్చే భక్తులకు, గ్రామస్థులకు నీటి ఇబ్బందులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు వెంకటేశ్ ముదిరాజ్ తెలిపారు. బోరు అందుబాటులోకి రావడంతో



ఆలయ నిర్వహణకు, భక్తుల అవసరాలకు నీటి సౌకర్యం మెరుగుపడనుంది.

**సేవ చేసే అవకాశం అదృష్టం**

మన్నె వెంకటేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. మల్లన్న స్వామి ఆలయానికి సేవ చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. భక్తులు, గ్రామస్థులకు ఉపయోగపడేలా నీటి వసతి కల్పించడం సంతోషంగా ఉందని తెలిపారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో మోకిలా గ్రామం సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోకిలా సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌండ్ర సత్యం, పీఏసీఎస్ ఛైర్మన్ వేణుగోపాల్, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు. వెంకటేశ్ ముదిరాజ్‌ను అభినందించారు.

# ఘనంగా చేవెళ్ల నవనీత స్వామి పుట్టినరోజు వేడుక

**నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తాం చందనవెల్లి సర్పంచ్ చేవెళ్ల నవనీత స్వామి**
**మహాలక్ష్మి పథకం కింద 10 వేల సొంత ఆర్థిక సహాయం**

**షాబాద్ అక్టోబర్ 2 ( ప్రజాజ్యోతి )** చందనవెల్లి చేవెళ్ల సర్పంచ్ నవనీత స్వామి జన్మదినం సందర్భంగా గ్రామంలో 9 మంది నిరుపేద మహిళలకు మహాలక్ష్మి పథకం కింద రూ.10 వేల చొప్పున సొంత ఖర్చులతో ఆర్థిక సహాయం అందించారు. పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ చేవెళ్ల నవనీత స్వామి చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది.అలాగే యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్లను పంపిణీ చేశారు. గ్రామంలోని యువతతో పాటు మరింత మందికి హెల్మెట్లు అందజేశారు తెలిపారు. ఇంకా ఊరిలో ఉన్న యువత అందరికి పంపిణి చేస్తామన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ నవనీత స్వామి మాట్లాడుతూ.. గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి చంద్రశేఖర్ ,జనార్దన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కుమ్మరి చెన్నయ్య , వెంకటేష్, ఉపసర్పంచ్ శ్రీశైలం వార్డుమెంబెర్ శ్రీ హరి కాలమ్మ వెంకటేష్ సాయికిరణ్ అనసూయ శిరీష రాఘవ



చారి,రమేష్,వెంకటయ్య గీతయాదయ్య, గాడిల కిష్టయ్య అప్పల కిష్టయ్య రాజమల్లు వార్డు సభ్యులు అందరు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**రాంపూర్ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్**

**తలకొండపల్లి,అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి)** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామ పంచాయతీలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ దేశానికి అందించిన సేవలు,స్వాతంత్ర్య సాధన కోసం చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సత్యం,అహింస,శాంతి,సోదరభావం వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు.ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ,సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ ముందుకు సాగడమే గాంధీజీకి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా విబి జి రామ్‌జి,జల్ జీవన్ మిషన్ పనులపై రాంపూర్ గ్రామ పంచాయతీ ఆవరణంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామ సభకు సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,గ్రామ కార్యదర్శి రవీందర్,వార్డు సభ్యులు దొరిబాయి లాలమ్మ-జంగయ్య,కాకి రాము,తిక్కల జంగయ్య,పబ్బ రమేష్, చంద్రకళ సుధాకర్,మత్స్యకార సొసైటీ జనరల్ సెక్రటరీ చిల్కం శేఖర్,మాజీ సర్పంచ్ మనమ్మ-యాదయ్య,మాజీ ఎంపీటీసీ కటికల భీమమ్మ-యాదయ్య, జర్నలిస్టు మీసాల మహేష్,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,నాయకులు షర్ఫుద్దీన్, విజయ్ కుమార్, రొయ్యల మహేష్, పాండు రెడ్డి,అంజన్ రెడ్డి,బండారు వెంకటేష్,బి ఎల్ ఓ మద్ది కృష్ణారెడ్డి,





హరికృష్ణ, శ్రీను,రొయ్యల రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో బాపూజీ హైస్కూల్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2(ప్రజా జ్యోతి )** జగద్గిరిగుట్ట,వేంకటేశ్వర నగర్ లో గల బాపూజీ హై స్కూల్ ఆవరణలో గాంధీ జయంతిని పురస్కరించుకొని పాటశాల కరెస్పాండెంట్ వ్యవస్థాపకులు నవ్వ ప్రభాకర్ రావు గాంధీ విగ్రహానికి పుల్లమాల వేసి గాంధీ జయంతి ఘనంగా జరుపుకునరు ఈ వేడుకకు పాటశాల ఉఫధ్యాయిని ఉఫధ్యాయులు యన్ శ్రీనివాస్ రావు,నాగి రెడ్డి , సత్యనారాయన, కారుణాకర్, శ్రీమతి అనిత, జంపైయః, మేరీ మొధాలైనవారు పాల్గొనారు మరియు విధ్యార్థిని,విధ్యార్ధులు పాల్గొని కార్యక్రమం ఘనంగా జరుపుకొని సంతోశాలను వ్యక్తపరిచారు



# ఓబీసీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్**

**కొత్తూర్ అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)** ఈ నెల 4వ తేదీన శంషాబాద్‌లో నిర్వహించనున్న ఓబీసీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జాతీయ జనగణనలో ఓబీసీ కులగణన సాధన కోసం నిర్వహిస్తున్న బహిరంగ సభకు బీసీ సోదరులందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రతి వార్డు నుంచి బీసీ వర్గాల ప్రజలను సమన్వయం చేసుకుంటూ, ఐక్యతతో శంషాబాద్ సభకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.



# నాంచేరిలో గాంధీ జయంతి.. గ్రామసభ

**చేవెళ్ల, అక్టోబరు 02(ప్రజా జ్యోతి):** నాంచేరి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి గ్రామాభివృద్ధి, చేపట్టాల్సిన పనులపై చర్చించారు. గ్రామసభలో వీబీజీ--రామ్‌జీ పథకం కింద చేపట్టనున్న పనుల వివరాలను టీఏ రవిశంకర్ గ్రామస్థులకు వివరించారు. గ్రామంలో అందుబాటులో ఉన్న వనరులు, వాటి వినియోగంపై పంచాయతీ కార్యదర్శి భాస్కర్ వివరించారు. గ్రామ అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూర్ణచందర్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్, సీసీ మనయ్య, వీఓఏ ప్రమీల, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# బహదూర్ పల్లి 294 డివిజన్ లో ఘనంగా మహాత్మా గాంధీ 157 జయంతి వేడుకలు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2(ప్రజా జ్యోతి )** ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాదు యాదవ్ మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం కోసం మహాత్మా గాంధీజీ చేసిన పోరాటం ప్రపంచానికే ఆదర్శం. గాంధీజీ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు ....స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ చూపిన అహింసా మార్గం కోట్లాది మందిని ఏకతాటిపైకి తీసుకువచ్చింది.గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛత, సామాజిక సమానత్వం, పేదల సంక్షేమం దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా కృషి చేయాలి.గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా స్ఫూర్తిని నేటి తరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ యాదవ్ పిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ దుడ్డు రాహుల్ రచ్చ నాయక్ బాల్ రెడ్డి మరియు యువకులు పాల్గొన్నారు



# గాంధీ, శాస్త్రి ఆశయాలు ఆదర్శం

**ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల, అక్టోబరు 02(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, కమిషనర్ బి. యాదగిరి, వైస్‌చైర్మన్ రాములుగౌడ్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గాంధీజీ సత్యం, అహింసా సిద్ధాంతాలతో దేశానికి మార్గదర్శకంగా నిలిచారని గుర్తుచేశారు. లాల్‌బహదూర్ శాస్త్రి దేశ సేవలో ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహనీయుల త్యాగాలు, సేవలు, ఆశయాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సేవలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలే స్ఫూర్తి.. ఎంజీ నగర్లో ఘన నివాళులు



**అల్వాల్ అక్టోబర్ 2(ప్రజా జ్యోతి )** 157వ గాంధీ జయంతి సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గం ఎంజీ నగర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ దేశానికి చేసిన సేవలను, అహింసా మార్గంలో ఆయన సాగించిన పోరాటాన్ని నాయకులు కొనియాడారు.మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోట లక్ష్మీకాంత్ రెడ్డి, ఏ–బ్లాక్ అధ్యక్షుడు శేఖరన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, సీనియర్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, లడ్డు రెడ్డి, దిడ్ల స్వామి, శ్రీశైలం యాదవ్, సూర్య కిరణ్, నాగేశ్వరరావు, సంజయ్ గౌడ్, రాజేందర్ యాదవ్, వెంకటేష్ గౌడ్, వెంకటేష్, సర్వేష్ యాదవ్, సాయిరాం గౌడ్, శకుంతల నాయుడు, విజయ నిర్మల, లక్ష్మి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్వాల్ జేఏసీ ప్రాంగణంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**అల్వాల్ అక్టోబర్ 2(ప్రజా జ్యోతి )** మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా అల్వాల్‌లోని జేఏసీ ప్రాంగణంలో ఘనంగా నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారి ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, సురేందర్ రెడ్డి, భాస్కర్, ప్రకాష్ గౌడ్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొని మహనీయులకు ఘన నివాళులు అర్పించారు.

# సత్యం శాంతి అహింసల ప్రతీక బాపూజీ

ఎంపీడీవో రాధారాణి



**యాచారం, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** గాంధీ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో రాధారాణి ఆధ్వర్యంలో మహాత్ముని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీజీ శాంతి అహింస సత్యం సిద్ధాంతాలను ఆచరించారని స్వాతంత్ర ఉద్యమంలో ఆయన త్యాగాలను స్మరించుకున్నారు. నాడు బ్రిటిష్ పాలకులకు దీటుగా ప్రజల్లో స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని రగుల్కొల్పిన మహనీయుడు బాపూజీ అని కొనియాడారు. ఆయుధాలు ఏమి లేకుండా సత్యం శాంతి అహింస ఆయుధాల ద్వారా నాటి ఆయన పోరాటం బ్రిటిష్ పాలనను అంతమొందించారని గుర్తు చేశారు. గాంధీజీ స్వచ్ఛతకు ప్రాధాన్యతని ఇచ్చారని ఆయన ఆశయాలకు అనుగుణంగా గ్రామాలన్నీ మరింత స్వచ్ఛ గ్రామాలుగా ఉండేలా అంతా ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపులపై దాడులు -- 138 మద్యం సీసాలు స్వాధీనం



**ఉప్పల్, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి** :ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. రామంతాపూర్‌లోని దేవేందర్ నగర్, ఇందిరానగర్ ప్రాంతాల్లో చేపట్టిన తనిఖీల్లో ముగ్గురు మహిళలపై ఎక్సైజ్ కేసులు నమోదు చేసి, మొత్తం 138 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.అక్టోబర్ 2న ఉదయం 11:30 గంటలకు దేవేందర్ నగర్‌లో ధీరావత్ కవిత వద్ద నుంచి 49 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. మధ్యాహ్నం 1 గంటకు ఇందిరానగర్‌లో కొత్త రత్నమాల వద్ద నుంచి 64 సీసాలు, మధ్యాహ్నం 3 గంటలకు అదే ప్రాంతంలో బానోత్ వనిత వద్ద నుంచి 25 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.అక్రమంగా మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# చేగుర్ లో హరి యూనివర్సిటీ విద్యార్థుల సేవ స్ఫూర్తి..!

స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో 100 మంది విద్యార్థుల శ్రమదానం

ఆకట్టుకున్న సర్పంచ్ శ్రీశైలం సేవ





**నందిగామ, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని చేగుర్ గ్రామంలో పరిశుభ్రత దైవత్వం అనే నినాదాన్ని చాటుతూ గ్రామంలో స్వచ్ఛతకు నిలయంగా మారింది. కన్హ శాంతి వనంలోని హరి యూనివెర్సిటీ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛత సేవ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమానికి విచ్చేసిన హరి యూనివర్సిటీ ఛాన్సర్ రిజిస్టర్ మరియు వంద మంది విద్యార్థుల బృందానికి గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ఘన స్వాగతం పలికారు. అనంతరం అందరూ కలిసి శ్రమదానంలో పాల్గొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ చుట్టూ ఏళ్లుగా పేరుకుపోయిన పిచ్చి మొక్కలు చెత్తాచెదారాన్ని విద్యార్థులు గ్రామస్తులు కలిసి తొలగించారు. సర్పంచ్ శ్రీశైలం స్వయంగా చేతికి కొడవలి పట్టి పిచ్చి మొక్కలను తొలగించారు, అందరి దృష్టిని ఆకర్షించింది. విద్యార్థులు కేవలం పుస్తకాలకి పరిమితం కాకుండా సమాజసేవలో పాల్గొనడం గొప్ప విషయం, చేగుర్ ఆదర్శంగా గ్రామంగా తీర్చిదిద్దుతానని ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని సర్పంచ్ శ్రీశైలం అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు, గ్రామపంచాయతీ పాలక పాలకవర్గం సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయమాభివృద్ధికి రాష్ట్రస్థాయి సన్మానం హర్షనీయం

వ్యాయామ ఉపాధ్యాయుడు ఎండి సాబేర్

రాష్ట్రస్థాయి విశిష్ట సేవలకు సన్మానం దక్కడం సంతోషం



**యాచారం, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** రాష్ట్రస్థాయిలో విశిష్టమైన సేవలకు కృషి చేసిన వారికి మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ స్టేడియంలో సన్మాన ప్రశంస పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క ఇతరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని చింతపట్లకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు సాబేర్ రాష్ట్రస్థాయిలో చేసిన సేవలకు అనుగుణంగా ఆయనను సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. సామాజిక సేవ, పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల అభివృద్ధి, వ్యాయామ విద్యాభివృద్ధికి చేసిన కృషిని గుర్తించి సన్మానించినట్లు తెలిపారు. విశిష్టమైన సేవలకు గాను సన్మానం ప్రశంసాపత్రం అందుకోవడం సంతోషంగా ఉందని సాబేర్ చెప్పారు. కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్తా తదితరులు ఉన్నారు.

# గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్

మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సర్పంచ్ బాసు నాయక్

సిద్దాపూర్ లో గ్రామసభ



**కొత్తూరు అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)** గాంధీ జయంతిని పురస్కరించుకుని కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో సర్పంచ్ బాసు నాయక్ అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బాసు నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను గ్రామసభలో చర్చించి, ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దోబ్బల యాదయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ డిపార్ట్మెంట్ ఎన్నికలు

ఎన్నికల అధికారిగా గుండూరి వెంకటేశ్వర్లు




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ డిపార్ట్మెంట్ గెజిడెడ్ ఆఫీ సర్స్ అసోసియేషన్ ( బిజివో ప్రారం) ఎన్నికలు ఈ ఆదివారం 04.10.2026 రోజున గెజిటెడి భవన్, నాంపల్లిలో నిర్వహిస్తారు. టిజివో సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా గందూరి. వెంక టేశ్వార్లు, టిజివో నగరశాఖ అధ్యక్షులు, సహాయ ఎన్నికల అధికారిగా సయ్యద్ షాకట్ హుస్సేన్, డి.ఎ.వో ఫోరం ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తారు. కేంద్ర సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు ప్రధాన కార్యదర్శిగా శ్యామ్ ల పర్యవేక్షణలో జరిగే ఈ ప్రతిష్టాత్మకమైన ఎన్నికలలో రిజిస్ట్రేషన్ స్టాంప్స్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొంటారు.

# మహాత్ముని మార్గం సదా ఆచరణీయం

పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు పొద్దుటూరి రవీందర్ గుప్తా

మండల కేంద్రంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**యాచారం, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** జాతిపిత బాపూజీ మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షుడు పొద్దుటూరి రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శాంతి, సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకొని దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. మహాత్మా గాంధీ సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. సత్యం, శాంతి, అహింసలు ఆయన సిద్ధాంతాలని అన్నారు. మహాత్ముని మార్గం సదా ఆచరణీయమని సిద్ధాంతాలకు అనుగుణంగా నడవడమే ఆయనకు ఇచ్చే ఘనమైన, నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు నాళ్ళ మురళి కృష్ణ గుప్తా, ప్రొద్దుటూరి సురేందర్ గుప్త, విసంశెట్టి సంతోష్ గుప్త, గుండెట్టి ప్రవీణ్ గుప్త, తదితరులు ఉన్నారు.

# టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల ర్యాలీ




**ఉప్పల్,అక్టోబర్ 2,ప్రజాజ్యోతి:** జాతీయ మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని, మీడియా కమిషన్ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం కొత్త మీడియా చట్టాన్ని తీసుకొచ్చి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి కోరుతూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ( ఐజెయు ) పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీ యు డబ్ల్యు జె ) మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యం లో ఈసీఐఎల్ చౌరస్తాలో జర్నలిస్టులు ర్యాలీ చేపట్టిన అనంతరం గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పియుడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు పి మల్కయ్య లు అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే కాప్రా ప్రెస్ క్లబ్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ ( ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా,) మేడిపల్లి ప్రెస్ క్లబ్, ఉప్పల్ ప్రెస్ క్లబ్, షామీర్పేట ప్రెస్ క్లబ్, కీసర ప్రెస్ క్లబ్, ఘట్కేసర్ ప్రెస్ క్లబ్, అల్వాల్ ప్రెస్ క్లబ్ ల ప్రతినిధులు, జవహర్ నగర్, మల్కాజిగిరి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు జర్నలిస్టుల నిరసనకు మద్దతు పలికి ర్యాలీలో పాల్గొన్న వారిలో ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) నాయకులు కే ధర్మేంద్ర, టి సత్యప్రసాద్ లు ఉన్నారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga

# అదనపు కట్నం వేధింపులు.. వివాహిత ఆత్మహత్య

**అత్తింటివారిపై తల్లి ఫిర్యాదు.. కేసు నమోదు**

**చేవెళ్ల, అక్టోబరు 2 (ప్రజాజ్యోతి):** ఆరేళ్ల కాపురం.. అదనపు కట్నం కోసం వేధింపుల ఆరోపణలు.. పెద్దల పంచాయితీలు, పోలీసుల కౌన్సెలింగ్ జరిగినా పరిస్థితి మారలేదని కుటుంబసభ్యులు ఆరోపించారు. చివరకు ముడిమ్యాల అటవీ ప్రాంతంలో వివాహిత రాధిక(24) బలవన్మరణానికి పాల్పడింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**ఆరేళ్ల క్రితం వివాహం**

ముడిమ్యాల గ్రామానికి చెందిన గుండాల మధుకు నందిగామ మండలం చెగూరుకు చెందిన దోర నరసమ్మ మూడో కుమార్తె రాధిక(24)తో ఆరేళ్ల కిందట వివాహమైంది. పెళ్లి సమయంలో 12 తులాల బంగారం, రూ.2.50 లక్షల నగదు ఇచ్చినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కొంతకాలం వీరి కాపురం సజావుగానే సాగింది.

**అదనపు కట్నం కోసం వేధింపులు?**

ఇటీవల అదనపు కట్నం తీసుకురావాలని భర్త మధు, మామ లక్ష్మయ్య, అత్త పద్మమ్మ, బావ మహేందర్, తోటికోడలు శిరీష వేధించినట్లు రాధిక కుటుంబసభ్యులు ఆరోపించారు. పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయితీలు నిర్వహించి



నచ్చజెప్పినా వేధింపులు ఆగలేదన్నారు. దీంతో 15 రోజుల కిందట రాధిక తల్లి చేవెళ్ల పోలీసులను ఆశ్రయించింది. ఇరువర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు.

**టిఫిన్ సెంటర్ నుంచి అటవీ ప్రాంతానికి..**

రాధిక, మధు దంపతులు ఆరు నెలలుగా ముడిమ్యాల గేటు వద్ద టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం ఇద్దరూ సెంటర్‌కు వెళ్లారు. కొద్దిసేపటికే రాధిక ముడిమ్యాల అటవీ ప్రాంతంలో ఉరేసుకున్నట్లు మధు అన్న మహేందర్ బంధువులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చాడు. దీంతో




కుటుంబసభ్యులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

**మృతదేహంపై గాయాలున్నాయని తల్లి ఫిర్యాదు..**

రాధిక శరీరంపై గాయాలు ఉన్నాయని, ఆమె మృతిపై అనుమానాలున్నాయని తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అత్తింటివారి వేధింపుల కారణంగానే తన కుమార్తె బలవన్మరణానికి పాల్పడిందని ఆరోపించింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, కుటుంబసభ్యులు చేసిన ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అవార్డుల ప్రధానోత్సవానికి దరఖాస్తుల ఆహ్వానం

**ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఆలూరి విల్సన్**

**సామాజికవేత్తలు, కళాకారులు,కవులు, గాయనీ గాయకులకు అవార్డులు,రివార్డులు..**

**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** వివిధ రంగాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ సరైన గుర్తింపు లేక మరుగునపడుతున్న కళాకారులు, కవులు, గాయనీ గాయకులు, సామాజికవేత్తలను గుర్తించి, వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యంగా ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని సంస్థ అధ్యక్షులు, ప్రముఖ నిర్మాత, దర్శకులు, నటులు, కవి, రచయిత, జర్నలిస్ట్, గాయకులు డాక్టర్ ఆలూరి విల్సన్ తెలిపారు. సంస్థ 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లో సినీ గాన విభావరితో పాటు పలు అంతర్జాతీయ స్థాయి బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపులు, అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ఇందిరా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఫ్రెండ్షిప్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ మైల్‌స్టోన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లియోనార్డ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌తో పాటు వివిధ అవార్డుల కోసం అర్హులైన




ప్రతిభావంతులను ఎంపిక చేయనున్నట్లు డాక్టర్ ఆలూరి విల్సన్ పేర్కొన్నారు. కళలు, సాహిత్యం, సంగీతం, సామాజిక సేవ తదితర రంగాల్లో విశేష కృషి చేస్తున్న వారికి తగిన గుర్తింపు కల్పించడంతో పాటు అవార్డులు, రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.

**మరుగునపడిన ప్రతిభకు గుర్తింపు..**

ప్రతిభ ఉండి కూడా ఆర్థిక, సామాజిక పరిస్థితుల కారణంగా ఎంతోమంది కళాకారులు వెలుగులోకి రాలేకపోతున్నారని, అటువంటి వారిని గుర్తించి ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఆలూరి విల్సన్ వివరించారు. అవార్డుల ప్రదానం ద్వారా కళాకారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపడంతో పాటు, వారి ప్రతిభకు విస్తృతమైన వేదిక కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హత కలిగిన సామాజికవేత్తలు, కళాకారులు, కవులు, గాయనీ గాయకులు తమ పూర్తి వివరాలను వాట్సాప్ ద్వారా పంపించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

**అక్టోబర్ 7న అవార్డుల ప్రదానోత్సవం**

హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్ శ్రీముఖ్ కాంప్లెక్స్‌లో ఉన్న అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో అక్టోబర్ 7, 2026న ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు తమ ఇంటిపేరు, పేరు, చిరునామా, అనుభవ వివరాలతో పాటు పాస్‌పోర్ట్ సైజు ఫోటోను 9494861669 వాట్సాప్ నంబర్‌కు పంపించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డాక్టర్ ఆలూరి విల్సన్ కోరారు. ప్రతిభకు తగిన గుర్తింపు లభించేలా, మరుగునపడిన కళాకారుల నైపుణ్యాన్ని సమాజానికి పరిచయం చేసే ఈ కార్యక్రమంలో అర్హులైన వారంతా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పరుగు పందెంలో ప్రతిభను కనబరిచిన అక్షయ

**3 కిలోమీటర్ల రాష్ట్రస్థాయి ఎంపికకు ఎన్నికైన బాలిక అక్షయ ను అభినందించిన ప్రిన్సిపాల్**

**కేశంపేట అక్టోబర్ 3 ప్రజా జ్యోతి** రాష్ట్ర స్థాయి మూడు కిలోమీటర్ల పరుగు పందెంలో ఎంపికై ఉపాధ్యాయుల మన్నాళ్లు పొంది బల అనిపించుకున్న బాలిక కాకునూరు గ్రామానికి చెందిన మూల కనకలక్ష్మి లక్ష్మయ్య దంపతుల కూతురు అక్షయ రాష్ట్ర స్థాయి మూడు కిలోమీటర్ల పరుగు పందెం పోటీలకు ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని ఉపాధ్యైనీలు తోటి విద్యార్థులు ప్రశంసించారు పాలమాకులలో ని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బావీభూ) డి సెక్షన్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని అక్షయ రాజేంద్రనగర్. ఇటీవల జరిగిన స్పోర్ట్స్ మీట్ లో రాష్ట్రస్థాయి 3 కిలోమీటర్ల పరుగు పందెంలో ఎంపిక కావడానికి ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యింది. అంతేకాకుండా హై జంప్ లో కూడా ప్రతిభను కనబరిచింది గ్రామీణ ప్రాంత విద్యార్థినీ అయిన అక్షయ జాతీయస్థాయిలో ఎంతో ఎదిగి ,క్రీడలలో రాణించి బంగారు పతకాలు అధిరోహించాలని పాఠశాల ఉపాధ్యాయినీలు ఆకాంక్షించారు. అక్షయ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల తోటి విద్యార్థినిలు,కాకునూరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలోని క్రీడా ఉపాధ్యాయిని పిఈటి కి అందుకు ప్రోత్సహించిన ఉపాధ్యానీలకు అక్షయ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జి అనిత మాట్లాడుతూ... అక్షయ క్రీడల్లో చూపిన పట్టుదల అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి చదువు నేర్పిన గురువులకు,కన్న తల్లిదండ్రులకు, పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# జ్వరాన్ని నిర్లక్ష్యం చేయొద్దు

**లక్షణాలను గుర్తించి సకాలంలో వైద్యులను సంప్రదించాలి: డా. గంప ధీరజ్ కుమార్**

**"జ్వరం లక్షణం మాత్రమే.. కారణాన్ని గుర్తించి సరైన చికిత్స పొందడమే ముఖ్యం."**

రాంపల్లి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):జ్వరం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా దాని తీవ్రత, ఇతర లక్షణాలను గమనించి సకాలంలో వైద్యులను సంప్రదించాలని డా. గంప ధీరజ్ కుమార్, ఎం.బి.బి.ఎస్., ఎం.డి. (జనరల్ మెడిసిన్) సూచించారు. జ్వరం స్వయంగా ఒక వ్యాధి కాకుండా శరీరంలో జరుగుతున్న మార్పుకు ఒక ముఖ్యమైన లక్షణమని తెలిపారు. వైరల్, బ్యాక్టీరియా తదితర అంటువ్యాధులతో పాటు ఇతర అనారోగ్య పరిస్థితుల్లోనూ జ్వరం రావచ్చని చెప్పారు.

జ్వరంతో పాటు తీవ్రమైన తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వణుకు, నిరంతర వాంతులు, విరేచనాలు, తీవ్రమైన నీరసం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పి, చర్మంపై దద్దుర్లు, రక్తస్రావం, స్పృహలో మార్పులు వంటి లక్షణాలు ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. జ్వరం ఎక్కువగా ఉండటం లేదా తగ్గకుండా కొనసాగడం కూడా వైద్యుల సలహా తీసుకోవాల్సిన పరిస్థితిగా భావించాలన్నారు.

**స్వయంగా మందులు వాడకూడదు**

జ్వరం వచ్చిందని సొంతంగా మందులు కొనుగోలు చేసి వాడటం మంచిది కాదని డా. ధీరజ్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా వైద్యుల సూచన లేకుండా యాంటీబయాటిక్స్ తీసుకోవడం వల్ల అవసరం లేని మందుల వినియోగంతో పాటు దుష్ప్రభావాలు, మందులకు సూక్ష్మజీవుల నిరోధకత వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. వ్యాధి కారణాన్ని బట్టి వైద్యులు అవసరమైన పరీక్షలు సూచించి చికిత్స నిర్ణయిస్తారని తెలిపారు.

**నీరు, విశ్రాంతి అవసరం**

జ్వరం ఉన్నప్పుడు శరీరంలో నీరు తగ్గకుండా తగినంత ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. నీరసం, చెమటలు, వాంతులు లేదా విరేచనాలు ఉన్నవారు ద్రవపదార్థాల విషయంలో మరింత జాగ్రత్త వహించాలన్నారు. తేలికపాటి, పోషకమైన ఆహారం తీసుకుంటూ తగినంత విశ్రాంతి తీసుకోవాలని చెప్పారు.

**పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్త**

చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారికి జ్వరం వచ్చినప్పుడు మరింత జాగ్రత్త అవసరమన్నారు. పిల్లల్లో నీరు తాగకపోవడం, అసాధారణంగా నిద్రపోవడం, మూర్ఛ, శ్వాసలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలని సూచించారు.

**దోమల ద్వారా వచ్చే జ్వరాల నివారణ**

దోమల ద్వారా వ్యాపించే జ్వరాలను నివారించేందుకు ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. దోమతెరలు ఉపయోగించడం, సాయంత్రం సమయంలో శరీరాన్ని పూర్తిగా కప్పే దుస్తులు ధరించడం, అవసరమైన దోమల నివారణ చర్యలు చేపట్టడం ద్వారా దోమల కాటును తగ్గించుకోవచ్చన్నారు.



**ఎప్పుడు అత్యవసర వైద్య సహాయం అవసరం?**

జ్వరంతో పాటు శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది, స్పృహ కోల్పోవడం, మూర్ఛ, నిరంతర వాంతులు, తీవ్రమైన నీరసం, రక్తస్రావం, తీవ్రమైన ఛాతీ లేదా కడుపునొప్పి, మూత్రం గణనీయంగా తగ్గడం, పరిస్థితి వేగంగా క్షీణించడం వంటి లక్షణాలు కనిపిస్తే ఇంటి వద్ద చికిత్స కొనసాగించకుండా వెంటనే అత్యవసర వైద్య సహాయం పొందాలని డా. ధీరజ్ కుమార్ సూచించారు."జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరూ భయపడాల్సిన అవసరం లేదు. అయితే జ్వరానికి కారణాన్ని గుర్తించడం ముఖ్యం. లక్షణాలను గమనిస్తూ, స్వయంగా మందులు వాడకుండా, అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించి సకాలంలో చికిత్స పొందడం ద్వారా తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు" అని డా. గంప ధీరజ్ కుమార్ తెలిపారు.

# హామీల అమలులో జాప్యం వద్దు.. ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

**16వ రోజుకు చేరిన ఆల్వాల్ జేఏసీ రిలే నిరాహార దీక్షలు**

**అల్వాల్ అక్టోబర్ 2(ప్రజా జ్యోతి)** తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అల్వాల్ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 16వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దీక్షా శిబిరానికి మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్ కిషోర్ గౌడ్, మెదక్ జిల్లా జేఏసీ చైర్మన్ సీ.ఎల్. యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరై దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు ఎన్నో పోరాటాలు, దీక్షలు, నిరసనలు చేపట్టి కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కేకే కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ, కమిటీ చేసిన సిఫార్సులతో పాటు ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇకనైనా కాలయాపన చేయకుండా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి, స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ఆల్వాల్ జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. 16వ రోజు రిలే నిరాహార దీక్షలో పుట్నాల కృష్ణ, దయాకర్, మంద శోభన్ బాబు, అనంతుల సంతోష్, డోలి సుధీర్, డోలి సుకుమార్, ముత్యాలు, బి. పరమేశ్వర్, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ రెడ్డి, యాదగిరి, లక్ష్మణ్, రామయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పటోళ్ల సురేందర్ రెడ్డి, సీ.ఎల్. యాదగిరి, భాస్కర్, మల్లేష్, సంగమేశ్వర్, నగేష్, దేవయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మురళి, ప్రకాష్ గౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.



# 4000 స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను పూర్తి చేసుకున్న టీఎస్‌సీఎస్

**బంజారాహిల్స్,అక్టోబర్2(ప్రజాజ్యోతి):** జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ 4,000 స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను విజయవంతంగా పూర్తి చేసుకున్న మైలురాయిని ఘనంగా వేడుక చేసుకుంది. స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించడంలో మరియు తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మద్దతు ఇవ్వడంలో ఈ సంస్థ నిరంతరం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ వేడుకల్లో భాగంగా టీఎస్‌సీఎస్ ఒక ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. టీఎస్‌సీఎస్ బోర్డు సభ్యులు, అలాగే టీఎస్‌సీఎస్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్, చీఫ్ మెడికల్ రీసెర్చ్ ఆఫీసర్ మరియు కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్, జాయింట్ సెక్రెటరీ అలీమ్ బేగ్ మరియు వందన సమర్పణ చేసిన వైస్ ప్రెసిడెంట్ రత్నావళి సమక్షంలో సిబ్బందిని సత్కరించారు. 4,000 స్వచ్ఛంద రక్తదాన శిబిరాల పూర్తి కావడం అనేది.. క్రమం తప్పకుండా రక్తమార్పిడి అవసరమయ్యే రోగులకు సహాయక వ్యవస్థలను బలోపేతం చేయడంలో మరియు స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించడంలో టీఎస్‌సీఎస్ చేస్తున్న ప్రయత్నాలలో కీలక మైలురాయిని సూచిస్తుందన్నారు.




# ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడి జన్మదిన వేడుకలు

**అల్వాల్ అక్టోబర్ 2(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకుల రాము జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, తోట లక్ష్మీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, కేబుల్ శేఖర్, తదితరులు ఆకుల రామును ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం, ప్రజల కోసం ఆకుల రాము చేస్తున్న నిస్వార్థ సేవలను అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన నిరంతరం అందుబాటులో ఉంటూ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, మరిన్ని విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆకుల రాముకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# మహాత్మా గాంధీకి తొలి మేయర్ ఘన నివాళులు



**కాప్రా జవహర్ నగర్ అక్టోబర్ 2 ( ప్రజా జ్యోతి)**మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జవహర్ నగర్ తొలి మేయర్ శ్రీమతి మేకల కావ్య సి ఆర్ పి ఎఫ్ కాలనీలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేకల కావ్య మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సహనం, సేవా మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఆయన నాయకత్వం భారత చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండలు ముదిరాజ్, జిల్లా నాయకులు అల్లూరి రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ పల్లపు రవి,సుధాకర్, ఖాసిం, ఏల్లస్వామి, విక్రమ్, ఉధ్యామకారులు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, తథితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మెయిన్ రోడ్డు లో గాంధీ విగ్రహం దగ్గర జయంతి వేడుకలు

భారత్ యూత్ క్లబ్ అధ్యక్షుడు బజారు అర్జున్ గౌడ్,





**ఉప్పల్, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి** :ఉప్పల్‌లో మెయిన్ రోడ్డు లో గల మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత్ యూత్ క్లబ్ అధ్యక్షుడు బజార్ అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ వేడుకలకు ఉప్పల్ ముఖ్య అతిథులుగా షామీర్పేట ధర్మ రెడ్డి , మేకల శివారెడ్డి , కంది గంటి అశోక్ గౌడ్ , బజార్ మురళి గౌడ్, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, మార్నిని ఫణిందర్, పి జితేందర్ రెడ్డి, విట్టల్ రావు ముదిరాజ్, దువ్వల రమేష్, ఆడపు రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఫకీర్ నర్సిరెడ్డి రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను, దేశం కోసం ఆయన చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ సీనియర్ కాంగ్రెస్, బీజేపీ నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు,సర్దార్ సర్వాయి పాపన్న సంఘశీ అభిమానులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

# అనారోగ్య బాధితునికి రూ.3 లక్షల ఎల్ఓసీ అందజేత



**ఉప్పల్,అక్టోబర్ 2, ప్రజా జ్యోతి** :మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కృష్ణానగర్ కాలనీకి చెందిన పి. నాగరాజుకు వైద్య చికిత్స నిమిత్తం రూ.3 లక్షల ఎల్ఓసీ లెటర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి అందజేశారు.

# గాంధీ జయంతి వేడుకలు ఘనంగా



**యాలాల్అక్టోబర్ 2: ప్రజా జ్యోతి** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నగరంలోని వివిధ ప్రాంతాల్లో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ శివయ్య ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లుపలువురు ప్రముఖులు గాంధీజీ అహింస, సత్యాగ్రహం, సత్యం, శాంతి వంటి సిద్ధాంతాలను స్మరించుకున్నారు. దేశభక్తి గీతాలు ఆలపించి, గాంధీజీ జీవిత విశేషాలపై ప్రసంగించారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పూర్ణపురి నర్సింలు వాడు మెంబర్లు గ్రామస్తులు తతలు పాల్గొన్నారు

# 37 లక్షల రూపాయలతో సీడీఎఫ్ నిధులతో డా. బి.ఆర్. అంబేద్కర్ భవన్

శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి :





**ఉప్పల్,అక్టోబర్ 2, ప్రజా జ్యోతి** :మల్లాపూర్ డివిజన్ పరిధిలోని దుర్గానగర్ కాలనీలో కాంస్టిట్యూయెన్సీ డెవలప్మెంట్ ఫండ్ (సీడీఫ్ ) నిధులు రూ.37 లక్షలతో నిర్మించనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ భవన్‌కు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు.ఈ భవన్ నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానిక ప్రజలకు సామాజిక, సాంస్కృతిక మరియు ప్రజా కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, సాయి జెన్ శేఖర్ మేడల మల్లికార్జున్ స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీకి ఘన నివాళులు

పలు డివిజన్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,అక్టోబర్ 2, ప్రజా జ్యోతి** :జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చెర్లపల్లి డివిజన్ పరిధిలోని సోనియా గాంధీ నగర్, ఈసీ నగర్, మీర్‌పేట--హెచ్‌బీ కాలనీ డివిజన్, మల్లాపూర్ ప్రాంతాల్లో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన తీరు చిరస్మరణీయమని అన్నారు.గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన, శాంతియుతమైన భారతదేశం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజంలో సోదరభావం, సామాజిక బాధ్యత మరింత బలోపేతం అవుతుందని అన్నారు.అనంతరం ఆయా ప్రాంతాల్లో ప్రజలతో కలిసి గాంధీజీకి నివాళులు అర్పించి, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**ఉప్పల్, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి** :ఉప్పల్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ వార్డు కార్యాలయ ఆవరణలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ వేడుకలకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను, దేశం కోసం ఆయన చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్, చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

# మహాత్మ చూపిన శాంతి, అహింస మార్గాల ద్వారానే సమసమాజ స్థాపన సాధ్యం

మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్






**ఉప్పల్,అక్టోబర్ 2, ప్రజా జ్యోతి** :చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మహాత్మ గాంధీ జయంతి ని పురస్కరించుకొని ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలోని మరియు గణేష్ నగర్ కాలనీలోని మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
సమ సమాజ స్థాపన కేవలం శాంతి, అహింస అనే ఆయుధాల ద్వారానే సాధ్యమని, గాంధీ చూపిన మార్గం శాంతి, అహింస మార్గాలను అందరూ అనుసరించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, బాలకృష్ణ గౌడ్, రామాంజనేయులు,శ్యామ్, మార్కా శీను, శివ , గణేష్ నగర్ అసోసియేషన్ సభ్యులు రాజమౌళి, దేవేందర్, వెంకన్న, దశరథ్ రెడ్డి, గణేష్, నాగేష్, ఈశ్వరయ్య, శ్రీనివాస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చోరీ బంగారం రికవరీ.. మహిళా అరెస్ట్

మహిళను రిమాండ్ కు తరలించిన పోలీసులు

**యాచారం, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** బంగారం చోరీ విషయంలో ఓ మహిళను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు శుక్రవారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు. ఈనెల 1న చౌదర్పల్లిలో వృద్ధురాలు అయిన వజ్రమ్మ (65) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇదే అదునుగా బావించి ముఖానికి గుడ్డ ధరించి మాయ మాటలతో నమ్మించి నాలుగు తులాల బంగారు పుస్తెలతాడు అపహరించిన విషయం విధితమే. అయితే కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేయగా నిందితురాలని గుర్తించి అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితురాలు ఇబ్రహీంపట్నం మండలం పోచారంకు చెందిన ఈర్లపల్లి జయగా గుర్తించి చోరీ చేసిన నాలుగు తులాల పుస్తెలతాడు రికవరీ చేసినట్లు తెలిపారు. అనంతరం ఆమెను రిమాండ్ కు తరలించినట్లు సిఐ వెల్లడించారు.

# ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపులపై దాడులు -- 138 మద్యం సీసాలు స్వాధీనం





**ఉప్పల్, అక్టోబర్ 2,ప్రజాజ్యోతి** :ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. రామంతాపూర్‌లోని దేవేందర్ నగర్, ఇందిరానగర్ ప్రాంతాల్లో చేపట్టిన తనిఖీల్లో ముగ్గురు మహిళలపై ఎక్సైజ్ కేసులు నమోదు చేసి, మొత్తం 138 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అక్టోబర్ 2న ఉదయం 11:30 గంటలకు దేవేందర్ నగర్‌లో ధీరావత్ కవిత వద్ద నుంచి 49 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. మధ్యాహ్నం 1 గంటకు ఇందిరానగర్‌లో కొత్త రత్నమాల వద్ద నుంచి 64 సీసాలు, మధ్యాహ్నం 3 గంటలకు అదే ప్రాంతంలో బానోత్ వనిత వద్ద నుంచి 25 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# గాంధీ జయంతి సందర్భంగా ఉప్పల్‌లో ఘనంగా నివాళులు

స్వచ్ఛభారత్ కార్యక్రమం, పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**ఉప్పల్, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి :**జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఉప్పల్‌లోని గాంధీ విగ్రహం వద్ద ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.అనంతరం ఎంఎంసీ పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించి, వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు షామీర్‌పేట్ ధర్మారెడ్డి, ఉప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, దువ్వల రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఫకీర్ నర్సిరెడ్డి, ఏ. సూరి యాదగిరి, బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు ఆడెపు రమేష్, గిరిజన మోర్చా అధ్యక్షుడు బానోత్ రాజు నాయక్, మమత, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర జ్యోతి, శారద, ఎంఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ గాంధీనగర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్



**ఉప్పల్,అక్టోబర్ 2, ప్రజా జ్యోతి** :రామంతాపూర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, సమానత్వం, సామాజిక ఐక్యత వంటి మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవకు అంకితం కావాలని సూచించారు.కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫీక్, జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొగిలి లింగం, గాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు లఘుసాని శ్రీనివాస్ గౌడ్, అజీజ్ ఖాన్, గంగపుత్ర భాస్కర్, మిట్టు గౌడ్, హరీష్ గౌడ్, గాయత్రి గౌడ్, గంగపుత్ర అశోక్, వరలక్ష్మి, తబస్సు బెగం పూస మల్లికార్జున్, పూస బాలరాజ్, శివకుమార్, ఎండీ షకీల్, ఎండీ మతీన్, నరసింహ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. గాంధీజీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం -- ప్రజాసేవే నిజమైన నివాళి అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది.

# ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**గోదావరిఖని :** గాంధీ జయంతి, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ. ముస్తఫా ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తాలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి మరియు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరై మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నగర మేయర్ మహంకాళి స్వామి , డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్ , కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ. ముస్తఫా , కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహనీయులను స్మరించుకున్నారు. గాంధీజీ, శాస్త్రిజీల ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకంఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ , మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కేవలం ఒక వ్యక్తి కాదని, సత్యం, అహింస అనే ఆయుధాలతో ప్రపంచానికి కొత్త మార్గాన్ని చూపిన మహోన్నత శక్తి అని కొనియాడారు. 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించిన గాంధీజీ, దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కుల కోసం పోరాడి, అనంతరం భారతదేశానికి తిరిగి వచ్చి స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని గుర్తుచేశారు. సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి మహత్తర ఉద్యమాల ద్వారా దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిశను చూపారని తెలిపారు. అదేవిధంగా భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబరత, నిజాయితీ, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని అన్నారు. సాధారణ కుటుంబం నుంచి ఎదిగి దేశ ప్రధానమంత్రి స్థాయికి చేరుకున్న శాస్త్రి , తన సరళమైన జీవితం, నిస్వార్థ సేవ, అంకితభావంతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో సైనికుల ధైర్యాన్ని, రైతుల కృషిని దేశ నిర్మాణానికి సమానంగా గుర్తించిన శాస్త్రి "జై జవాన్ ? జై కిసాన్" అనే నినాదాన్ని దేశానికి అందించారని తెలిపారు. సరిహద్దుల్లో దేశాన్ని కాపాడే సైనికుడు, దేశానికి అన్నం అందించే రైతు ఇద్దరూ దేశానికి వెన్నెముకలని చాటి చెప్పిన మహానేత శాస్త్రి గారని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం, మత సామరస్యం వంటి ఆశయాలతో పాటు శాస్త్రిజీ చూపిన నిజాయితీ, నిరాడంబరత, దేశభక్తి, రైతులు?సైనికుల పట్ల గౌరవం నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. మహనీయుల జయంతులను కేవలం వేడుకలుగా నిర్వహించడం కాకుండా, వారి ఆశయాలను ఆచరణలో పెట్టడమే వారికి అందించే నిజమైన నివాళి అని అన్నారు. నేటి యువత గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జీవితాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదరబోయిన రవికుమార్, బొంతల రాజేష్, మారెల్లి రాజిరెడ్డి, తిప్పారపు శ్రీనివాస్, కార్పొరేటర్లు గట్ల రమేష్, నెలకంటి రాము, చుక్కల లావణ్య శ్రీనివాస్, ధూళికట్ట సతీష్, ఫజల్, మాటూరి సత్య ప్రసాద్, వడ్లూరి రవి, సాగి సంతోష్ రావు, శంకర్ నాయక్, కొమ్ము స్వప్న వేణు, కన్నూరి భాగ్యలక్ష్మి శంకర్, తిప్పారపు మానస శరత్, సహజ రాజేందర్, ఆసిఫ్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలు భాస్కర్, పంజా శ్రీనివాస్, నజీమొద్దీన్, మొహీన్, గఫూర్, మారుపాక శంకర్, ఆడెపు రవి, గుండేటి శంకర్, నర్సోజీ, యాద వెంకటరమణ, మాజీ కార్పొరేటర్లు, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనారిటీ సెల్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ , మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే

## డిమాండ్స్ డే కార్యక్రమం కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రం



**రామాయంపేట** దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరిం చాలని ఐజేయూ పిలుపుమేరకు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలో డిమాండ్స్ డే నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కలెక్టర్ ఎఓ యూనుస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు ఎ. శంకర్ దయాళ్ చారి మాట్లాడుతూ సమాజంలో పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినంగా పాటిస్తున్నట్లు తెలిపారు. సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, ఆధునిక యుగానికి అనువైన విధాన సిఫార్సులను రూపొందించడానికి ఒక కొత్త మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయడం అత్యవసరమని తెలిపారు. పాత్రికేయులు, మీడియా సంస్థల భద్రత కోసం ఒక ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలని పేర్కొన్నారు. పత్రికా రంగం భారత ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పనిచేస్తుందని స్వతంత్ర, సురక్షితమైన మీడియా వాతావరణం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి పునాది. శారీరక దాడులు, ఏకపక్ష నిర్బంధాలు, ఆన్‌లైన్ వేధింపులు, సంస్థాగత బెదిరింపులను ఎక్కువగా ఎదుర్కొంటున్నారని తెలిపారు. మీడియా సిబ్బంది తమ విధులను నిర్భయంగా నిర్వర్తించేలా చూడటానికి, కేంద్ర ప్రభుత్వం పాత్రికేయులను, మీడియా సిబ్బందిని, వార్తా సంస్థలను హింస, అనుచిత అణచివేత నుండి కాపాడే ఒక పటిష్టమైన, స్వతంత్ర జాతీయ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 1955, 1958 చట్టాల కింద మొదటగా హామీ ఇవ్వబడిన ప్రత్యేక రక్షణలను తక్షణమే పునరుద్ధరించాలని పేర్కొన్నారు. మీడియా ఉద్యోగుల కోసం రెండు దశాబ్దాల క్రితం 2007లో ఏర్పాటు చేయబడిందని జీవన వ్యయాలు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగినప్పటికీ, ప్రభుత్వ, కార్పొరేట్ రంగాలలో జీతాలు ఎప్పటికప్పుడు సవరించబడుతున్నప్పటికీమీడియా కార్మికులకు చట్టబద్ధమైన వేతన నవీకరణలు అందలేదని తెలిపారు. ముద్రణ, ప్రసార మరియు డిజిటల్ మీడియా సిబ్బందిని కలుపుకొని, న్యాయమైన, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సర్దుబాటు చేయబడిన పరిహార నిర్మాణాలను సిఫార్సు చేయడానికి ఒక కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ళు, ఇళ్లస్థలాల సమస్య పరిష్కరించడంతో పాటు ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని, జర్నలిస్టులపై నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తగిన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీ. జి. శ్రీనివాస్ శర్మ, ఐజేయూ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బొందుగుల నాగరాజు, ప్రెస్ క్లబ్ కోశాధికారి అశోక్, గౌరవ సలహాదారులు ఫారూక్ హుస్సేన్, శ్రీధర్, హరినాథ్, గౌరవ అధ్యక్షులు కామాటి కృష్ణ, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ బాధ్యులు రమేష్ గౌడ్, నగేష్, శివ చరణ్, ప్రకాష్, రామ కృష్ణ గౌడ్, కృష్ణ గౌడ్, రాజశేఖర్, బోనగిరి చంద్రశేఖర్, గోవర్ధన్ రెడ్డి, చింతల రమేష్, ఖయ్యూం, యూసుఫ్ అలీ, సఫ్దర్, హమీద్, రాము పటేరి, నరేందర్, నర్సింహులు, సత్యనారాయణ, భైరవరెడ్డి, రాంచందర్ రెడ్డి, గిరి, శ్రీహరి గౌడ్, కార్తీక్ సాయి, ఆంజనేయులు గౌడ్, సుభాష్, రాఘవులు, జనార్దన్, రఘు, స్వాగత్ రాజు, శ్రీను, రాజ శేఖర్, అల్లాడి శేఖర్, లక్ష్మి నారాయణ, మురళీధర్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జైలు జీవితం మార్పునకు వేదిక కావాలి



**కరీంనగర్ :** జైలు జీవితం మార్పునకు వేదిక కావాలని గతం గురించి ఆలోచించకుండా ఇక్కడున్న సౌకర్యాలతో స్కిల్స్ పెంచుకుంటూ, చదువు నేర్చుకుంటూ బయటకు వెళ్లిన తర్వాత మంచి పౌరులుగా ఉన్నత స్థాయిలో ఉండేలా బాటలు వేసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఖైదీలకు సూచించారు. మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లాకేంద్రంలోని జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి శివకుమార్, కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే స్థానిక సంస్థలు, శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జైలు సిబ్బంది ఖైదీల సంక్షేమం, నైపుణ్యాలు పెంచేందుకు అందిస్తున్న శిక్షణ వివరాలు, పెట్రోల్ బంకు, అప్రెంటిషిప్ ద్వారా కల్పిస్తున్న ఉపాధి, వసతి, కౌన్సెలింగ్, వైద్య సౌకర్యాలు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఖైదీల కుటుంబ సభ్యుల్లో అనారోగ్యం బారిన పడితే అవసరమైన వైద్యసాయం, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా ఖైదీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. ఖైదీల సంక్షేమం కోసం జైలు వెల్ఫేర్ సొసైటీ తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. జైలు జీవితం ఖైదీలలో పరివర్తన తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా జడ్జి శివకుమార్ మాట్లాడుతూ. సత్యం, అహింస అనే ఆయుధాలు ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు గాంధీజీ అని పేర్కొన్నారు. జైలు అంటే శిక్షించే స్థలం కాదని ఖైదీలను సంస్కరించే ప్రదేశమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మహాత్మా గాంధీ ఎన్నో రోజులు జైలు జీవితం గడిపారన్నారు. గాంధీజీ జైలు జీవితంలోనే క్రమశిక్షణ నేర్చుకొని రామాయణం ఇతర పుస్తకాలు చదివి జ్ఞానం పెంచుకున్నారన్నారు. జైలు జీవితం శిక్షకాలం కాదని ఆధ్యాత్మిక శిక్షణ కేంద్రం అని గాంధీజీ చెప్పినట్లు జడ్జి పేర్కొన్నారు. ఖైదీల సంక్షేమానికి వైద్య సేవలు, ఉల్లాసంగా గడపడానికి యోగ విద్య , ఇతర ఆటల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సెక్రటరీ యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ. జైలుకు వచ్చిన తర్వాత స్వేచ్ఛ అంటే తెలుస్తుందని కోపం, ప్రతీకారం తగ్గించుకోవాలని ఖైదీలకు సూచించారు. సమస్య వచ్చినప్పుడు ఆందోళన చెందకుండా, భావోద్వేగాలను నియంత్రించుకొని ప్రశాంతంగా ఆలోచించి ముందుకు సాగాలని పేర్కొన్నారు. గతం మన చేతుల్లో లేదని.. మన భవిష్యత్తు ఎలా ఉండాలో నిర్ణయించుకొని ముందుకు సాగాలని ఖైదీలకు సూచించారు. జైలు నుంచి బయటకు వెళ్లేటప్పటికీ మన కుటుంబ సభ్యులకు మనలో మారిన మనిషి కనిపించాలన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. ఇక్కడున్న సౌకర్యాలు, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణను సద్వినియోగం చేసుకొని బాధ్యత కలిగిన మనిషిలాగా బయటకు వెళ్లాలని ఖైదీలకు సూచించారు. కోపంలో నిర్ణయం తీసుకుంటే తర్వాత బాధపడతారని.. కొత్త ఆలోచనలతో మనల్ని మనం ఆవిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాకారుల పాటలు, చిన్నారుల నృత్యాలు అలరించాయి. అనంతరం పాటల పోటీల్లో ప్రతిప కనబరిచిన ఖైదీలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జైలు శాఖ అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల డిమాండ్ల దినంగా గాంధీ జయంతి

### జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### టియుడబ్ల్యూజె (ఐజెయు)



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి అక్టోబర్ 2వ తేదీని 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినం'గా పాటించాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ చారి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయులు, మీడియా రంగానికి సంబంధించిన కీలకమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. 1978లో రెండో పత్రికా కమిషన్‌ను నియమించగా, 1982లో నివేదిక సమర్పించిందని, అప్పటి నుంచి నేటి వరకు మీడియా రంగంలో 24 గంటల ప్రసార నెట్‌వర్క్‌లు, డిజిటల్ వార్తా వేదికలు, సోషల్ మీడియా వంటి విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. జర్నలిస్టులు, మీడియా సంస్థల భద్రతకు ప్రత్యేక కేంద్ర చట్టం తీసుకురావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్, జిల్లా కోశాధికారి, జిల్లా అక్రిడిటేషన్ సభ్యుడు రాఘవేందర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి క్యాష్‌లెస్ వైద్యసేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు వెంకటేష్, షఫీ, అశోక్, ప్రవీణ్ చారి, రాజు, రవీందర్, ప్రమోద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం ఆపదలో ఆర్థిక భరోసా

### నిమ్స్‌లో చికిత్స పొందుతున్న మహిళకు రూ.15 వేల సాయం



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):** ఇచ్చిన మాటకు కట్టుబడి, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్నట్లు మాజీ సర్పంచ్, కోట్పల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్ తెలిపారు. కరీంపూర్ గ్రామానికి చెందిన కావలి జంగమ్మ నిమ్స్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించుకోవడంతో, ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం రూ. 15 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా జంగమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని అనిల్ ఆకాంక్షించారు. అనంతరం బర్వాద్ మాజీ సర్పంచ్ వెంకటేష్ యాదవ్ జంగమ్మను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆపదలో ఉన్న పేదలకు తన వంతు సహాయాన్ని అందిస్తానని అనిల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానికులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్ముడి ఆశయాలను ఆచరించడమే ఘన నివాళి

**కూకట్‌పల్లి :** మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్?1లో గాంధీజీ విగ్రహానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను అధికారులు గుర్తుచేసుకున్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజా సేవలో నిజాయితీ, బాధ్యతాయుతమైన విధానాలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. అనంతరం కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ డైరెక్టర్ (యూబీడీ), మేనేజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది గాంధీజీకి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

# బతుకమ్మ చీరల పంపిణీ

**కరీంనగర్ :** బతుకమ్మ పండుగ సందర్భంగా సీతారాంపూర్ 23వ డివిజన్ బృందావన్ కాలనీలో పేద మహిళలకు కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్ చీరలను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్న సంప్రదాయంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజల సంతోషంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు అండగా నిలిచి సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. మహిళలందరూ బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ కు ఇక రిటైర్మెంటేనా?

### సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల భూదోపిడి ఆధారాలు చూపించలేదన్నదే బిఆర్ఎస్ నాయకుల బాదట

### ముందున్నది మొసళ్ల పండగ

### బిఆర్ఎస్ నాయకులకు ఎందుకంత తొందర

### సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ :** సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ భారీ సక్సెస్ కావడంతో బిఆర్ఎస్ నాయకులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ముఖరంపురలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రాబోయే రోజుల్లో సిరిసిల్లను కాంగ్రెస్ గెలుచుకోవడం ఖాయం ఇక్కడి నుండి మంత్రి పదవి ఇస్తామని ప్రకటిస్తే బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ ను ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించారని మొత్తం మీద భవిష్యత్తులో బిఆర్ఎస్ గెలిచే అవకాశం లేకున్నా ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులంతా కలిసి కేసీఆర్ ఇక రటైర్మెంటే అని చెప్పకనే చెప్పారని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ అందుకే ఫాంహౌస్ లో నుండి బయటకు రావడం లేదని అన్నారు. ఒకవైపు బీఆర్ఎస్ నాయకుల భూదోపిడి పై విచారణ జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల మీటింగులో ఆధారాలు చూపించలేదని బిఆర్ఎస్ నాయకులు బాద పడుతున్నారని అన్నీ ఆధారాలు ప్రజల ముందు ఉంచుతారని ముందున్నది